AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# ఆక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

epaper.aakshitha.com
akshithanews | akshithatelugudaily

మంగళవారం 27, మే 2025 | సంపుటి : 15 సంచిక : 208 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్







## కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదన్న కేసీఆర్

- 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం
- మిగులు ఉత్పత్తి ఉండేలా ప్రణాళికలు
- డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క

2లో



కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని అన్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుర్తు చేశారు. విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్లు పెట్టకుండా ఎలా ఇస్తున్నారు.. ఉన్నవన్నీ కాంగ్రెస్ పార్టీ హయం లోనివే అని చెప్పాను.. నాగర్ కర్నూల్ జిల్లా పోల్కంపల్లి, బొమ్మంపల్లి, పదర సబ్ స్టేషన్లను ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు.

## ట్రాఫిక్ విధుల్లో ట్రాన్స్‌జెండర్ల తీరు భేష్

- అవకాశమిస్తే రాణిస్తామని నిరూపించారు
- సచివాలయంలో ట్రాన్స్‌జెండర్లతో మంత్రి సీతక్క బేటీ

2లో



ట్రాఫిక్ అసిస్టెంట్లుగా విధులు నిర్వర్తిస్తున్న ట్రాన్స్ జెండర్లతో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ మీటింగ్ కు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్ తో పాటు- ఇతర ఉన్నతాధికారులు హాజరు అయ్యారు.


## కులగణన ముమ్మాటికీ రాహుల్ విజయం

- ఇదే విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్తాం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

2లో

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఒత్తిడి వల్లే కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాడానికి కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. సోమవారం ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లో ఓబీసీ ప్రతినిధులతో కీలక సమావేశం జరిగింది.





## భారత్‌ను ద్వేషించడమే పాక్ పని

- మనకు హాని కలిగించే చర్యలతోనో సరి
- భారత విభజన తరువాత పాక్ సాధించింది ఇదే
- పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధిపై భారత్ దృష్టి
- గుజరాత్ పర్యటనలో మరోమారు పాక్‌పై ప్రధాని విమర్శలు

వివరాలు 2లో




భారత్‌ను ద్వేషించడం, మనకు హానికలిగించే మార్గాల గురించి ఆలోచించడమే పాకిస్తాన్ ముందున్న లక్ష్యమని ప్రధాని మోడీ మండిపడ్డారు. గుజరాత్ పర్యటనలో పాకిస్థాన్‌పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ దేశం ఏకైక లక్ష్యం అదేనని అన్నారు.









## అందాల పోటీలకు 200 కోట్లు

- రైతన్నలకు మాత్రం మొండిచేయి
- కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్ రావు విమర్శలు

2

అందాల పోటీలకు రూ.200 కోట్లను ఖర్చు చేసిన ప్రభుత్వం.. రైతుల సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మండిపడ్డారు. లక్ష కోట్లకు టెండర్లు పిలిచి పనులు చేస్తున్నారు కానీ.. పేదలు, రైతులు అడిగితే రూపాయి లేదంటున్నారని ఫైర్ అయ్యారు.

## కవిత లేఖ ఎఫెక్ట్

బిజెపిపై విమర్శలకు దిగిన కేటీఆర్

చర్లపల్లి రైల్వే స్టేషన్, ఢిల్లీ విమానాశ్రాయలపై పోస్ట్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

బీజేపీని ఎందుకు విమర్శించటం లేదని పార్టీ మహిళా నేత.. మరో పక్క సొంత చెల్లెలైన కల్వకుంట్ల కవిత లేఖాస్త్రం సంధించడంతో ..దాని ప్రభావమో ఏమో కానీ... బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం బీజేపీని టార్గెట్ చేశారు. చర్లపల్లి రైల్వే స్టేషన్, ఢిల్లీ విమానాశ్రయం వీడియోలు పెట్టి సోషల్ మీడియాలో సెటైర్లు వేశారు. హైదరాబాద్‌లో రూ.430 కోట్లు- ఖర్చు పెట్టి కట్టిన చర్లపల్లి రైల్వే స్టేషన్ అయినా, లేదా ఢిల్లీ విమానాశ్రయం పైకప్పులైనా, బిజెపి మార్క్ చాటిచెప్పటానికి ఒక సాధారణ వర్షం సరిపోతుంది. అంటూ



ఎద్దేవా చేశారు. గతేడాది ఢిల్లీ ఎయిర్ పోర్ట్‌లో ఊడిపోయిన పైకప్పు ఇదే కాదా? అంటూ అప్పటి వీడియో పోస్ట్ చేసిన కేటీఆర్.. చర్లపల్లి రైల్వే స్టేషన్లో పై కప్పు రేకులు ఊడిపడుతున్న వీడియో కూడా జతచేసి కామెంట్ చేశారు. వీటన్నింటినీ కూల్చివేసేందుకు ఒకే ఒక వర్షం పట్టిందన్నారు. వాళ్లు సరిగ్గా పైకప్పును కూడా నిర్మించలేకపోవడం విచారకరం. కానీ.. కాళేశ్వరం గురించి కామెంట్లు- చేయాలనుకుంటు-న్నారని ఎద్దేవా చేశారు. బిజెపి ప్రవేశపెట్టిన షేప్‌షిఫ్టర్ పైకప్పుల అద్భుతమైన కొత్త మోడల్‌ను ఏ ఏజెన్సీ నిర్వహిస్తోందనని నేను ఆశ్చర్యపోతున్నాను?! అంటూ కామెంట్ చేశారు కేటీఆర్. ఈ మేరకు ఆయన తన సోషల్ మీడియా అకౌంట్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

## అమెరికాలో ప్రభాకర్ రావుకు చుక్కెదురు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :



తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు-చేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు అమెరికాలో చుక్కెదురైంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక సూత్రధారైన ప్రభాకర్ రావు అమెరికాలో ఉంటున్న సంగతి తెలిసిందే. దీంతో అతన్ని ఇండియాకు రప్పించేందుకు తెలంగాణ పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా కేంద్ర సహకారం తీసుకున్న రాష్ట్ర పోలీసులు.. ప్రభాకర్ రావును రప్పించేందుకు ఇప్పటికే రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేశారు.

## ఫార్ములా కేసులో 28న విచారణకు రండి

కేటీఆర్‌కు ఎసిబి నోటీసుల

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు ఏసీబీ నోటీసులు పంపింది. ఫార్ములా ఈ కేసుకు సంబంధించి ఈ నెల 28వ తేదీన విచారణకు హాజరుకావాలని నోటీసులో పేర్కొంది. ఈ నోటీసులపై కేటీఆర్ స్పందించారు. యూకే, అమెరికా పర్యటన తర్వాత విచారణకు హాజరవుతానని ఆయన సమాధానం ఇచ్చారు. అయితే, నెలాఖరులో యూకే, అమెరికా పర్యటన షెడ్యూల్ ఇప్పటికే ఖరారైనందున.. తిరిగి వచ్చిన తర్వాత హాజరవుతానని కేటీఆర్ బదులిచ్చారు. రాజకీయ వేధింపుల్లో భాగంగానే నోటీసులు ఇచ్చారు. సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ కక్ష సాధింపు కోసం తహతహలాడుతున్నారు. 48 గంటల క్రితం ఈడీ ఛార్జ్‌షీట్‌లో రేవంత్ పేరు వచ్చింది. అందుకే ఆయన కక్ష పూరిత చర్యలకు పాల్పడుతున్నారు. చట్టాన్ని గౌరవించే వ్యక్తిగా విచారణకు సహకరిస్తానని కేటీఆర్ పేర్కొన్నారు. నోటీసులపై ఏసీబీకి లిఖిత పూర్వక సమాచారమిచ్చినట్లు- ఆయన తెలిపారు.

# కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదన్న కేసీఆర్

**20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం**

**మిగులు ఉత్పత్తి ఉండేలా ప్రణాళికలు**

**డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని అన్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుర్తు చేశారు. విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్లు పెట్టకుండా ఎలా ఇస్తున్నారు.. ఉన్నవన్నీ కాంగ్రెస్ పార్టీ హయంలోనివే అని చెప్పాను.. నాగర్ కర్నూల్ జిల్లా పోల్కంపల్లి, బొమ్మంపల్లి, పదర సబ్ స్టేషన్లను ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అధికారంలో ఉన్న పదేళ్లలో గిరిజనుల గురించి కేసీఆర్ ఆలోచించారా? అని ప్రశ్నించారు. భద్రాద్రి, యాదాద్రి నుంచి కరెంటు ఉత్పత్తి కాలేదని చెప్తే కేసీఆర్ నుంచి సమాధానం లేదు.. మిగులు విద్యుత్ ఉత్పత్తి ఉండేలా ప్రణాళికలు తయారు చేసుకొని ముందుకు సాగుతున్నాం.. 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చినా కోతలు లేకుండా ఇస్తున్నామంటే అది కాంగ్రెస్ పాలన.. 2050 నాటికి గాలి, సోలార్, నీటి ద్వారా విద్యుత్ ఉత్పత్తిని 20 వేల మెగావాట్ల లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం అని భట్టి అన్నారు. 29 లక్షల పంపు సెట్లకు ఇచ్చే కరెంట్ కు రూ.12,500 కోట్లు రైతుల పక్షాన కడుతున్నాం.. మహిళల అభివృద్దే, రాష్ట్ర అభివృద్ధి అని ముందుకు సాగుతున్నాం.. మహిళలకు లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి అన్నారు. ఇక, 22 వేల కోట్ల రూపాయలతో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పదేళ్లలో గిరిజనుల గురించి ఏనాడైనా ఆలోచించారా? అని ప్రశ్నించారు. సాగు చేసుకుంటుంటే ఆడవాళ్ళు అని చూడకుండా చెట్టుకు కట్టేసి కొట్టారు.. మా ప్రభుత్వంలో ఇందిరా సౌరగిరి జలవికాస పథకం అమలు చేస్తున్నాం.. అడవీని రక్షిస్తూనే.. అడవి బిడ్డల ఆత్మగౌరంగా బతికేందుకు ఏర్పాట్లు- చేస్తున్నాం.. గత ప్రభుత్వ హయంలో పెండింగ్ లో ఉంచిన రూ. 8వేల కోట్ల బకాయిలు తీర్చాం.. దెయ్యాలకు నాయకత్వం వహించిన వాళ్ళు దేవుడెలా అవుతారని అడిగారు. ప్రజలను వేధించే దెయ్యాలను తరిమికొట్టే సమయం ఆసన్నమైంది.. ఈ రాష్ట్రంలో సంపద సృష్టిస్తాం, ప్రజలకు పంచేస్తామన్నారు. ప్రజల పక్షమే, మా పాలన లక్ష్యం.. పాలమూరు జిల్లాలో కట్టిన ప్రతి ప్రాజెక్ట్ కాంగ్రెస్ కట్టిందే.. పాలమూరుపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం.. ప్రాధాన్యతగా ప్రాజెక్ట్ లు పూర్తి చేస్తాం.. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టును నిత్యం పర్యవేక్షిస్తూ.. అవసరమైన చోట భూసేకరణకు నిధులు విడుదల చేస్తున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు. భూమి లేని నిరుపేదలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తున్నామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రూ.12 వేల కోట్లతో ఇటీవల నల్లమల డిక్లరేషన్ ప్రకటించామన్నారు. ఉద్యోగులకు గత భారాస ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బకాయిలను క్రమంగా చెల్లిస్తున్నామన్నారు. ఉద్యోగులకు రూ.10 వేల కోట్ల బకాయిలు ఉంటే రూ.8వేల కోట్లు చెల్లించాం. రాష్ట్రంలో ఇళు లేని కుటు-ంబం ఉండకూడదని ప్రభుత్వం ఆలోచిస్తోంది. రూ.5 లక్షలకు తగ్గకుండా ఇందిరమ్మ ఇళ్లకు డబ్బులు ఇవ్వాలని ఆలోచిస్తున్నాం. విద్యావ్యవస్థను గాడిలో పెడుతున్నామని భట్టి విక్రమార్క అన్నారు.

# ట్రాఫిక్ విధుల్లో ట్రాన్స్‌జెండర్ల తీరు భేష్

**అవకాశమిస్తే రాణిస్తామని నిరూపించారు**

**సచివాలయంలో ట్రాన్స్‌జెండర్లతో మంత్రి సీతక్క బేటీ**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ట్రాఫిక్ అసిస్టెంట్లుగా విధులు నిర్వర్తిస్తున్న ట్రాన్స్ జెండర్లతో మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సచివాలయంలో సమావేశం అయ్యారు. ఈ మీటింగ్ కు హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్ తో పాటు- ఇతర ఉన్నతాధికారులు హాజరు అయ్యారు. గత ఆరు నెలల క్రితం ప్రయోగాత్మకంగా 44 మందిని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. దేశంలో మొట్ట మొదటిసారిగా ట్రాఫిక్ అసిస్టెంట్గా ట్రాన్స్ జెండర్లను తీసుకుంది. కేవలం పది రోజుల్లోనే ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్ను నియమించి తెలంగాణ సర్కార్ రికార్డు సృష్టించింది. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ట్రాన్స్ జెండర్లు అంటే సమాజంలో చిన్న చూపు ఉందన్నారు. కానీ దాన్ని అధిగమించి ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు తమ సత్తాను చాటారు.. ట్రాన్స్ జెండర్లకు అవకాశాలు కల్పిస్తే రాణిస్తామని ట్రాఫిక్ అసిస్టెంట్లు నిరూపించారు.. గత ఆరు నెలల్లో సకాలంలో విధులకు హాజరై తమ అంకిత భావాన్ని ప్రదర్శించారని తెలిపారు. ఎంతో క్లిష్టమైన ట్రాఫిక్ డ్యూటీని క్రమశిక్షణతో వహిస్తున్నారు.. ప్రతి ఒక్కరిలో సమర్థత ఉంటుందని ట్రాఫిక్ అసిస్టెంట్లుగా పని చేస్తున్న ట్రాన్స్ జెండర్లు గొప్ప ఉదాహరణగా నిలుస్తున్నారు.. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలోని ట్రాఫిక్ అసిస్టెంట్లు-గా ట్రాన్స్ జెండర్లను నియమించాం.. ఈ విషయాన్ని కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజస్థాన్ లోని ఉదయపూర్ లో నిర్వహించిన చింతన్ శివిర్ లో నేను ప్రత్యేకంగా ప్రస్తావించాను అని మంత్రి సీతక్క వెల్లడించారు. ఇక, తెలంగాణ మోడల్ ను ఆదర్శంగా తీసుకుని ఇతర రాష్ట్రాలు కూడా ఫాలో అవుతున్నాయని మంత్రి సీతక్క తెలిపారు. దేశానికి ఆదర్శంగా తెలంగాణ నిలుస్తోంది.. ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు తమను తాము నిరూపించుకున్నారు.. పోలీస్ శాఖలోనే కాకుండా ఇతర శాఖలో కూడా ట్రాన్స్ జెండర్లను నియమించే ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారు.. ఎక్కడ ట్రాన్స్ జెండర్ల మీద వివక్షత లేకుండా అన్ని రంగాల్లో వారికి అవకాశాలు కల్పిస్తాము అన్నారు. ట్రాన్స్ జెండర్లందరికీ ట్రాఫిక్ అసిస్టెంట్లు ఆదర్శంగా నిలుస్తున్నారు.. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మరింత మంది గౌరవప్రద ఉద్యోగాలు చేసేందుకు ముందుకు రావాలి అని మంత్రి పిలుపునిచ్చారు. పోలీస్ డ్రెస్ లో ట్రాన్స్ జెండర్లను చూసి సామాన్యులు సెల్యూట్ చేస్తున్నారు.. ఒకప్పుడు అవమానాలు ఎదుర్కొన్న ట్రాన్స్ జెండర్లు ఇప్పుడు అపూర్వ గౌరవాన్ని అందుకుంటున్నారు అని చెప్పుకొచ్చారు. సీఎం ఇచ్చే అవకాశాలను ట్రాన్స్ జెండర్లు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క తెలిపారు.

# కులగణన ముమ్మాటికీ రాహుల్ విజయం

**ఇదే విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్తాం**

**మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఒత్తిడి వల్లే కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకుందనే విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాడానికి కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. సోమవారం ఢిల్లీలోని ఇండియా ఇంటర్నేషనల్ సెంటర్లో ఓబీసీ ప్రతినిధులతో కీలక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ వల్లనే కులగణన సాకారం కాబోతుంది.. రాహుల్ గాంధీకి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపడం, తదుపరి కార్యాచరణ ఖరారు చేసుకోవాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ ఓబీసీ నేతలు, ప్రజా ప్రతినిధులు సమావేశమయ్యాం అని ఆయన పేర్కొన్నారు. రాహల్ గాంధీ డిమాండ్, ఒత్తిడి వల్లనే కేంద్ర ప్రభుత్వం కూడా దేశ వ్యాప్తంగా కుల గణనకు నిర్ణయం తీసుకుంది.. అయితే, దేశ వ్యాప్తంగా కుల గణన చేసేందుకు కేంద్ర బడ్జెట్ లో రూ. 500 కోట్లు మోడీ ప్రభుత్వం కేటాయుంపులు చేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కానీ, దేశంలో కుల గణన చేసేందుకు సుమారు 8 వేల కోట్ల రూపాయలు అవసరమని అంచనా ఉందని మంత్రి పొన్నం తెలిపారు. పైగా, కుల గణన పూర్తికి నిర్దిష్ట కాలపరిమితి కూడా కేంద్ర ప్రభుత్వం నిర్ధారించలేదు.. అందుకనే, కేంద్ర ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తేవాలన్నదే కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓబీసీ నేతల అభిప్రాయం తీసుకున్నామని చెప్పుకొచ్చారు. అన్ని అంశాలపై చర్చించి, తదుపరి కార్యాచరణపై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకుంటాం అన్నారు.

# భారత్‌ను ద్వేషించడమే పాక్ పని

**మనకు హాని కలిగించే చర్యలతోనో సరి**

**భారత విభజన తరువాత పాక్ సాధించింది ఇదే**

**పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధిపై భారత్ దృష్టి**

**గుజరాత్ పర్యటనలో మరోమారు పాక్‌పై ప్రధాని విమర్శలు**









**గాంధీనగర్ క్షిత ప్రతినిధి :**

భారత్‌ను ద్వేషించడం, మనకు హానికలిగించే మార్గాల గురించి ఆలోచించడమే పాకిస్తాన్ ముందున్న లక్ష్యమని ప్రధాని మోడీ మండిపడ్డారు. గుజరాత్ పర్యటనలో పాకిస్థాన్‌పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ దేశం ఏకైక లక్ష్యం అదేనని అన్నారు. భారత్ మాత్రం దేశంలోని పేదరికాన్ని నిర్మూలించి ఆర్థికాభివృద్ధి సాధించే లక్ష్యంతో ముందుకెళ్తోందన్నారు. సోమవారం గుజరాత్‌లోని దాహోద్‌లో రూ.24వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఇటీవల భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించిన ప్రధాని.. మన సోదరీమణుల సిందూరాన్ని తుడిచిపెట్టే దుస్సాహసానికి ఒడిగట్టిన వారి ముగింపు దగ్గరపడినట్లేనని తెలిసేలా చేశామన్నారు. దేశ విభజన తర్వాత ఏర్పాటైన పాకిస్థాన్ భారత్ పట్ల ద్వేషంతో బతుకుతోందని.. మనకు హాని చేయాలనుకుంటోందని మండిపడ్డారు. కానీ, భారత్ మాత్రం పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధి సాధించడం, అభివృద్ధి చెందిన దేశంగా ఎదగడమే లక్ష్యంగా నిర్దేశిరచుకొని ముందుకెళ్తోందని చెప్పారు. 2014లో ఇదేరోజు తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టానని నరేంద్రమోదీ గుర్తుచేసుకున్నారు. తొలుత గుజరాత్ ప్రజలు తనను ఆశీర్వదించారని, తర్వాత కోట్లాది మంది భారతీయులు ఆశీస్సులు అందించారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో భాజపా నేతలు ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ పర్యటనలో దాహోద్‌లో వేల కోట్లు- రూపాయల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. వెరావల్- అహ్మదాబాద్ మధ్య వందే భారత్ ఎక్స్‌ప్రెస్, వల్సాద్- దాహోద్‌ల మధ్య ఎక్స్‌ప్రెస్ రైలుకు జెండా ఊపారు. ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. 'దేశాన్ని వికసిత్ భారత్ దిశగా మార్చేందుకు 140 కోట్ల మంది ప్రజలు ఐక్యంగా పనిచేస్తున్నారు. ఈ 11 ఏళ్లలో ఎన్నో నిర్ణయాలు తీసుకున్నాం. దశాబ్దాల నాటి సంకెళ్లను బద్దలు కొట్టి, దేశాన్ని తయారీ కేంద్రంగా మార్చుతున్నాం. కార్లు, ఫోన్లు, బొమ్మలు, ఆయుధాలు ఎగుమతి చేస్తున్నాం. మూడు సంవత్సరాల క్రితం ఈ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశాను. దీనిపై ఎన్నో విమర్శలు వినిపించాయి. ఎన్నికల సమయం కాబట్టి ప్లాంట్‌కు పునాది వేశారు కానీ ఏ నిర్మాణాలు చేపట్టరని విమర్శించారు. కానీ ఈ రోజు ఇక్కడ ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారైంది. అది మనకు కనిపిస్తోందని మోదీ అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన తర్వాత, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేడు తన సొంత రాష్ట్రం గుజరాత్ లో పర్యటిస్తున్నారు. ఆయన రూ.77 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఐదు నగరాల్లో నాలుగు రోడ్ షోలు, మూడు బహిరంగ సభల్లో ప్రధాని ప్రసంగించ నున్నారు. దీనితో పాటు- , 'మేక్ ఇన్ ఇండియా' కింద, దాహోద్‌లో రూ. 21 వేల కోట్లకు పైగా వ్యయంతో ఏర్పాటు- చేసిన రైల్వే ఉత్పత్తి యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. తన రెండు రోజుల పర్యటనలో మొదటి రోజున, ప్రధాని వడోదర, భుజ్, అహ్మదాబాద్‌లలో రోడ్ షోలు నిర్వహించనున్నారు. సోమనాథ్- అహ్మదాబాద్ వందే భారత్ రైలును ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. ఆపరేషన్ సిందూర్ సైనిక చర్య కాదని అన్నారు. ఇది మన భారతీయుల సంస్కృతి, భావాల వ్యక్తీకరణ. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేసే వారు మోడీతో పోటీ- పడటం ఎంత కష్టమో కలలో కూడా ఊహించి ఉండరు. పిల్లల ముందే తండ్రిని కాల్చి చంపారు. ఈరోజు కూడా ఆ ఫోటోలు చూసినప్పుడు నా రక్తం మరిగిపోతుంది. ఇది 140 కోట్ల మంది భారతీయులకు సవాలు విసిరింది. కాబట్టి మోడీ దేశస్థులు అతనికి ఇచ్చిన పనిని చేశాడు. మోడీ తన త్రివిధ సైన్యాలకు స్వేచ్ఛా హస్తం ఇచ్చారు. మన సైన్యం గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచం చూడనిది చేసింది. సరిహద్దు వెంబడి పనిచేస్తున్న తొమ్మిది అతిపెద్ద ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఏప్రిల్ 22వ తేదీన పాక్ ఆడిన ఆటను మే 6వ తేదీ రాత్రి 22 నిమిషాల్లోనే మేము నాశనం చేసాము. కానీ పాకిస్తాన్ సైన్యం సాహసోపేతంగా వ్యవహరించినప్పుడు, మన సైన్యం పాకిస్తాన్ సైన్యాన్ని ఓడించింది అని మోడీ అన్నారు.అనంతరం రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. 2022లో ఆధునిక ఎలక్ట్రిక్ ఇంజిన్లను తయారు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. 2023లో ఆ దిశగా పని మొదలైంది. ఇప్పుడు ఆ ఫ్యాక్టరీ సిద్ధమైందని వెల్లడించారు. వేదికవద్దకు చేరుకోవడానికి ముందు మోదీ ర్యాలీలో పాల్గొన్నారు. ప్రజలకు అభివాదం చేశారు. ఆ ర్యాలీలో కర్నల్ సోఫియా ఖరేషీ కుటుంబం పాల్గొంది. వారు మోదీపై పూలు చల్లి ఘనస్వాగతం పలికారు. ఆపరేషన్ సిందూర్ వివరాలను మీడియాకు వివరించడంతో సోఫియా పేరు వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే.





# అందాల పోటీలకు 200 కోట్లు

**రైతన్నలకు మాత్రం మొండిచేయి**

**కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్ రావు విమర్శలు**

**సిద్దిపేట, అక్షిత ప్రతినిధి :**

అందాల పోటీలకు రూ.200 కోట్లను ఖర్చు చేసిన ప్రభుత్వం.. రైతుల సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మండిపడ్డారు. లక్ష కోట్లకు టెండర్లు పిలిచి పనులు చేస్తున్నారు కానీ.. పేదలు, రైతులు అడిగితే రూపాయి లేదంటున్నారని ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి ఎవరి కడుపు నింపేందుకు అందాల పోటీలు పెడుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతీ గ్రామంలో చెరువులకు నీళ్ళు ఇచ్చి ముదిరాజ్‌లకు ఉపాధి కల్పించామని గుర్తుచేశారు. చేపల పెంపకాన్ని భారీగా పెంచామన్నారు. సమైక్య రాష్ట్రంలో ఇక్కడి ప్రాజెక్‌లను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సగం జిల్లాలో చెరువుల్లో, కుంటల్లో చేపలు పోయలేదన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపల పెంపకం కోసం టెండర్లు పిలవడం లేదని మండిపడ్డారు. ఈ ఏడాది అన్ని చెరువుల్లో చేపలు వదలాలని.. లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలేది లేదని హెచ్చరించారు. జనుము జిలుగు విత్తనాలు దొరకడం లేదన్నారు. ఫ్యూచర్ సిటీ- కోసం రూ.4 వేల కోట్లు- ఖర్చు పెడుతారని... కాంట్రాక్టర్ల కోసం వేల కోట్లు- ఖర్చు పెడుతారని... కానీ రైతులకు మాత్రం రైతు భరోసా డబ్బులు ఇవ్వడం లేదంటూ మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాగా.. సోమవారం నాడు జిల్లాలోని నంగునూరు మండలం పాలమాకులలో కొరివి కృష్ణస్వామి, పండగ సాయన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు, శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండ ప్రకాష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రముఖుల విగ్రహాలను పెట్టు-కుని గుర్తించుకుంటు-న్నామని.. ప్రముఖుల చరిత్రలు బయటకు వస్తున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఏర్పడ్డ 1956 తరవాత మొదటి మేయర్ కృష్ణ స్వామి అని అన్నారు. పండగ సాయన్న భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తుచేశారు. పెద్దోన్ని కొట్టు- పేదలకు పెట్టాలనే నినాదంతో ఆయన పని చేశారన్నారు. స్వాతంత్రం వచ్చి 70 ఏండ్లు అయినా పేద ముదిరాజ్‌లకు సంక్షేమ పథకాలు అందడం లేదని వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకుంటే యుద్ధానికి కూడా సిద్ధమని బండ ప్రకాష్ హెచ్చరించారు.



# ప్రజావాణి ఆర్జీలపై ప్రత్యేక దృష్టి సారించాలి...!

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్...!!





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

సోమవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ ఆర్జీదారుల సమస్యల గురించి తెలుసుకుంటూ తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా (85) ఆర్జీలను స్వీకరించారు.ప్రజావాణిలో ఫిర్యాదుదారుల నుంచి వచ్చిన వివిధ సమస్యల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అధికారులకు సూచించారు. అదే విధంగా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదుల పరిష్కారానికై అన్ని మండలాల సంబంధిత తహసీల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తగిన చర్యలకు సూచనలు చేశారు.ఈ సందర్భంగా వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని, వాటిని పెండింగ్ లో లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.పట్టణంలోని ఐదో వార్డు ఇందిరమ్మ కాలనీకి చెందిన గణపురం మౌనిక, తన ఇంటి పక్కన సర్వీసు రోడ్డు కోసం వదిలిన ప్రభుత్వ స్థలాన్ని కొందరు కబ్జా చేశారని, 28/1 నంబర్ తో ఓ మరణించిన మహిళ పేరుతో నకిలీ పట్టా సృష్టించారని, అంతటితో ఆగకుండా తమ ఇంటిని కూడా కబ్జా చేయాలని చూస్తున్నారని, వారి స్థలం అని చెప్తూ ఇల్లు వదిలిపోవాలని బెదిరిస్తున్నారని, సదరు కబ్జా స్థలంపై సమగ్ర విచారణ చేపట్టి, వారి నుంచి రక్షణ కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు.బచ్చన్నపేట మండలం, సాల్వాపూర్ గ్రామానికి చెందిన జయంతి, అంజలి, అనిత, కమలమ్మ, నవనీత, లక్ష్మీ, కవితలు గృహ నిర్మాణ శాఖకు సంబంధించి తమ గ్రామం పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక అయిందని, ఇందులో భాగంగా తమకు ఇళ్లు మంజూరు కాగా కొందరు బేస్మెంట్ స్థాయి వరకు కట్టుకున్నారని, కానీ ఇప్పుడు వారి లొకేషన్ రావడం లేదని, బేస్మెంట్ కట్టి రెండు నెలలు గడుస్తున్నందున లొకేషన్ రానందున పని జరగడం లేదని, కావున ఈ సమస్యను పరిష్కరించాలని విన్నవిస్తూ దరఖాస్తు చేసియున్నారు. కొడకండ్ల మండలం, నీలిబండ తండా గ్రామానికి చెందిన గుగులోతు భీకి, తన 6 ఎకరాల 24 గుంటల భూమిని తన పెద్ద కుమారుడు అక్రమంగా పట్టా చేయించుకొని, ఇబ్బందులు పెడుతున్నాడని, ఆ భూమి మొత్తం రద్దు చేసి, తన పేరు మీదకు పట్టా చేయగలరని మనవి చేస్తూ ఆర్జీ ద్వారా కోరారు. బచ్చన్నపేట మండలం, బచ్చన్నపేట గ్రామానికి చెందిన బంజరు మల్లయ్య, తన ఒక ఎకరం 26 గుంటల భూమి, అలాగే 18 గుంటల భూమి నిషేధిత జాబితాలో పడిందని, కనుక ఆ జాబితా నుంచి తొలగించి, తన కుమారుల పేరు మీద గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు అనుమతి ఇప్పించుట గురించి అర్జీ చేశారు.జనగామ మండలం, పసరమడ్ల గ్రామానికి చెందిన కొంగరి రమ, గత 40 ఏళ్లుగా సొంత గ్రామంలో నివాసం ఉంటున్నానని, తనకు 80 గజాల స్థలం ఉందని, ఎటువంటి భూములు, ఇల్లు, ఆస్తులు గాని లేదని, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఇల్లు మంజూరు చేయుట కోరుతూ వినతిపత్రం సమర్పించనైనది.ప్రజావాణి అనంతరం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ ఆయా శాఖల జిల్లా అధికారులందరితో సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) మాట్లాడుతూ.. జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకం కింద వచ్చిన దరఖాస్తులను బీసీ, ఎస్సీ, ఎస్టీ కులాల్లోని ఉప కులాల వారీగా పారదర్శకంగా యువ వికాసం యూనిట్లకు అర్హుల ఎంపిక ప్రక్రియ నిర్ణీత గడువులోగా నిశితంగా పరిశీలించి, త్వరగా పూర్తిచేయాలని, అధికారులు సమష్టిగా పని చేసి, అర్హులందరికీ పథకం అమలయ్యేలా చూడాలని ఆదేశించారు.అదే విధంగా ప్రభుత్వ నియమ నిబంధనలను అనుసరిస్తూ నిరుపేదలకు ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తూ ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు జరగాలని, పేదలకు మాత్రమే పథకం అందే విధంగా కృషి చేయాలని సూచించారు. ఈ ప్రజావాణిలో ప్రత్యేక ఉప కలెక్టర్ లు సుహాసిని, హనుమాన్ నాయక్, డీఆర్డీఓ వసంత, డీపీవో స్వరూప, డీఏఓ రామారావు నాయక్, గృహ నిర్మాణ శాఖ అధికారి మాత్రు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ సత్య శారద సంతకం ఫోర్జరీ చేసిన నిందితుడు అరెస్టు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారద దేవి సంతకం ఫోర్జరీ చేసి నకిలీ నియామక ఉద్యోగ పత్రాలు తయారు చేసిన మంద కళ్యాణ్ ను అరెస్ట్ చేసిన హనుమకొండ పోలీసులు.

# మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం

## ఎంసిపిఐ పొలిట్ బ్యూరో సభ్యులు మర్రెడ్డి వెంకటరెడ్డి

## మహాసభల ప్రారంభం

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పట్టణంలోని సాయి కన్వెన్షన్ హాల్ లో ఎంసిపిఐ పొలిటి బ్యూరో సభ్యులు మర్రెడ్డి వెంకట్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. అనంతరం అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ నినాదాలు చేశారు. కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ అమరహే భీంరెడ్డి నరసింహారెడ్డి, వరంగల్ జిల్లా ఉద్యమాల్లో వీరమరణం చెందిన అందరికీ జోహార్లు అర్పించారు. కామ్రేడ్ వెంకటరెడ్డి మాట్లాడుతూ విప్లవాలకు పురిటి గడ్డ అయిన వరంగల్ నగరంలో మన పార్టీ ఎంసిపిఐ ప్రథమ మహాసభలలు జరపడం చాలా సంతోషం అన్నారు. ప్రస్తుతం దేశంలో ప్రజలను మత ప్రతిపాదికపైన విభజిస్తూ మతకల్లోలు సృష్టిస్తూ ప్రజల పైన భారాలు మోపుతూ ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్లకు దేశ సంపదను దోచే పెడుతున్న కేంద్రంలోని నరేంద్ర మోడీ అమీత్ శా నేతృత్వంలోనే బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని వివరించి చెప్పారు. నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదల నిరుద్యోగ పెరుగుదల మహిళలకు భద్రత లేకుండా పోవడం ప్రభుత్వం ఆస్తులను కారు చౌకగా అమ్ముకుంటున్న తీరు విద్య వైద్యం సాధారణ ప్రజలకు అందుబాటులో లేని స్థితిని రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నా తీరును ఉదాహరణగా వివరించారు. కామ్రేడ్ సంపత్ బృందం అలపించిన అమరవీరుల పాటలు ప్రత్యేకంగా ఆకర్షించాయి.అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన అమరవీరుల స్తూపంపై ఒక్కొక్కరు పూవులు జల్లు నిత్యం వీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ అమరజీవి కామ్రేడ్ పోగుల ఆగయ్య నామకరణతో ఏర్పాటుచేసిన ప్రతినిధుల సభలోకి హాజరయ్యారు.

ప్రతినిధులందరూ సమావేశం హాలు లోకి ప్రవేశించిన తరం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ లింగపల్లి శ్రీనివాస్ రెడ్డి ప్రతినిధుల ఆహ్వాన పలికే మహాసభల యొక్క ప్రాధాన్యత విశిష్టతను వివరించి వివిధ కమిటీలలో గల సభ్యుల పేర్లను సభలో ప్రకటించి రచిత నిధుల ఆమోదం తీసుకోవడం అనంతరంఎం సి పి ఐ రాష్ట్ర మహాసభలో కామ్రేడ్ వెంకట్ రెడ్డి ప్రారంభోత్సవం చేస్తూ మధ్య భారత దేశంలో ఆపరేషన్ ఖాగార్ పేరుతో కేంద్రంలోని మోడీ చాలా ప్రభుత్వం అంతర్జాతీయ న్యాయ సూత్రాలను తీసి రాజీని విచ్చలవిడిగా మరణ హోమం సృష్టిస్తున్నది మావోయిస్టుల మృతి భారత పేరుతో కేంద్ర రక్షణ బలగాలను పెద్ద ఎత్తున పడవలలో వ్యవహరించి ఆ పార్టీ అఖిలభారత ప్రధాన కార్యదర్శి వంకాల కేశవరావుతో పాటు అనేకమందిని పాషవీకారంగా హత్య చేయడమే గాక చివరికి వారి శవాలను కూడా కుటుంబ సభ్యులకు అప్పజెప్పకపోవడం దుర్మార్గమని దుయ్య బద్దారు. ప్రజలు వీరి యొక్క ప్రవృత్తినే అర్థం చేసుకోవాలని ఈ దుర్మార్గాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని విజ్ఞప్తి చేశారు.ఏప్రిల్ 22వ తేదీన జమ్ము కాశ్మీర్లో పహాల్వాన్ లో అమాయక టూరిస్టులపై జరిగిన హత్యాకాండను ఖండిస్తూ వారికి శ్రద్ధాంజలి సూటించారు. అత్యంత సున్నితమైన ప్రాంతం నిత్యం నిఘా నీడలో ఉండే జమ్మూ కాశ్మీర్లో 26 మంది అమాయకుల ప్రాణాలు గాలిలో కలిసిపోవడం పాలకుల వైఫల్యమని ఎత్తిచూపుతున్నదని అంతేగాక ఈనాటి వరకు బాధ్యులను గుర్తించక పోవటం ఒకవైపు ఉండగా దీనిని ఆసరా చేసుకుని దేశంలో మాత ఉద్దీ కథలను సృష్టించడం అత్యంత దారుణమైన విషయమని కేంద్ర ప్రభుత్వం వైఫల్యాన్ని మరుగుపరచటమే అని అన్నారు.ఈ మహాసభలో కేంద్ర కమిటి సభ్యులు నార్ల చంద్రశేఖర్ సంగతి సాంబయ్య బాసకర్ల బాబు రాష్ట్ర నాయకులు పానుగంటి నరసయ్య మాదం తిరుపతి తాటికొండ రవి జిల్లా నాయకులు భాష్పాక రమేష్ నరసయ్య లతోపాటు వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.




## మహంకాళి అమ్మ వారి ఆలయ పునర్నిర్మాణ భూమి పూజ

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.**

.మియపూర్ విలేజ్ లో ఉన్నటువంటి గ్రామదేవత మహంకాళి అమ్మవారు గుడి ఆలయ పునర్నిర్మాణము చేయడానికి భూమి పూజ కార్య క్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు,యూత్ సభ్యులు రాచమల్ల ఓంప్రకాష్ గౌడ్, రాచమల్ల నాగేశ్వర్ గౌడ్, రాగిర్ శంకర్ గౌడ్, వీరమల్ల వీరేందర్ గౌడ్, ప్రశాంత్ గౌడ్, భాస్కర్ గౌడ్, చేగూరి కిషోర్ గౌడ్, తాండ్ర రాజు గౌడ్, యెల్లంకి శ్రీనివాస్ గౌడ్, సతీష్ గౌడ్, క్రాంతి గౌడ్,తాండ్ర రాంచందర్ గౌడ్, బండారు మహేందర్ ముధిరాజ్, మన్నె సురేష్ ముధిరాజ్, నరేందర్ ముధిరాజ్,అశోక్ ముధిరాజ్,తాండ్ర జీతయ్య గౌడ్ పాల్గొన్నారు.



# గీతం విశ్వ విద్యాలయం లో ఎన్ సీసీ క్యాంపు

### కల్నల్ రమేష్ సరియాల్ నేతృత్వంలో మే 26 నుంచి జూన్ 4వ తేదీ వరకు సంయుక్త వార్షిక శిక్షణా శిబిరం




**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి**

సంగారెడ్డిలోని 33 (తెలంగాణ) బెటాలియన్ ఎన్ సీసీ క్యాడెట్ల కోసం సంయుక్త వార్షిక శిక్షణా శిబిరం (సీఏటీసీ-%×××%) మే 26 నుంచి జూన్ 4, 2025 వరకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ (రుద్రారం) ప్రాంగణంలో నిర్వహించనున్నారు. పది రోజుల పాటు నిర్వహించనున్న ఈ శిబిరంలో దాదాపు 600 మంది క్యాడెట్లకు తర్ఫీదు ఇస్తారు. సమిష్టి జీవనం, సమగ్ర అభివృద్ధికి ఈ శిబిరం విలువైన అవకాశాన్ని అందిస్తుందని ఆశిస్తున్నారు. నాయకత్వం, క్రమశిక్షణ, జట్టు కృషి, వ్యక్తిత్వ నిర్మాణం, జాతీయ సమైక్యత యొక్క బలమైన భావాన్ని పెంపొందించడానికి ఈ శిబిరాన్ని జాగ్రత్తగా రూపొందించారు. క్యాడెట్ల లో నాయకత్వ లక్షణాలు, బృంద స్ఫూర్తిని పెంపొందించడం, క్రమశిక్షణ, సహకారం, వ్యక్తిత్వ నిర్మాణాలను ప్రోత్సహించడం, సామాజిక సేవ, జాతీయ ఐక్యత స్ఫూర్తిని పెంపొందించడం లక్ష్యంగా నిర్ధేశించుకున్నారు. ఇందులో భాగంగా డ్రిల్, ఆయుధ శిక్షణ, కాల్పులలో నైపుణ్యాన్ని పెంపొందించడంతో పాటు సాహస కార్యకలాపాలు, శారీరక దారుఢ్యం వైపు క్యాడెట్లను ప్రేరేపిస్తారు. ఎన్ సీసీ బీ, సీ సర్టిఫికేట్ పరీక్షలకు క్యాడెట్లను సిద్ధం చేయడం, థల్ సైనిక్ క్యాంపు (టీఎస్సీ-2025), గణతంత్ర దినోత్సవ పెరేడ్ (ఆర్డీసీ-2026) వంటి ప్రతిష్టాత్మక శిబిరాలకు తగిన అభ్యర్థులను గుర్తించి శిక్షణ ఇవ్వనున్నారు. అలాగే సాయుధ దళాలలో అవకాశాల గురించి అవగాహన కల్పించడం, అగ్నివీర్, ఇతర సైనిక ప్రవేశ పథకాల ద్వారా కెరీరలను ఎంపిక చేసుకునేలా ప్రేరేపిస్తారు. బాధ్యతాయుతమైన పౌరులుగా నడుచుకునేలా క్యాడెట్ల వ్యక్తిత్వాన్ని రూపొందిస్తారు. అనుభవజ్ఞులైన ఎన్ సీసీ అధికారుల పర్యవేక్షణలో నిర్మాణాత్మక, తీవ్ర శిక్షణ నిర్వహించనున్నారు. తొలి రోజు క్యాంపు ఏర్పాటు, పత్రాల పరిశీలన, ఈ పదిరోజులలో చేపట్టే కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేస్తారు. శారీరక శిక్షణతో (పీటీ) ప్రారంభమయ్యే రెండు రోజు రోల్ కాల్స్ తో ముగియనుంది. ఈ శిక్షణ శిబిరాన్ని 33వ బెటాలియన్ ఎన్ సీసీ కమాండింగ్ ఆఫీసర్, క్యాంపు కమాండెంట్ కల్నల్ రమేష్ సరియాల్ మే 27న ఉదయం 9 గంటలకు అధికారికంగా ప్రారంభిస్తారు.క్యాడెట్లలో సృజనాత్మక వ్యక్తీకరణను ప్రోత్సహించడానికి సాయంత్రం వేళలో సాంస్కృతిక కార్యక్రమాలు, వాలీబాల్, ఖోఖో వంటి క్రీడలతో పాటు డ్రిల్, క్రాస్ కంట్రీ ఈవెంట్లను నిర్వహించనున్నారు. కల్నల్ రమేష్ నేతృత్వంలో నిర్వహించే ఈ క్యాంపులో డిప్యూటీ క్యాంప్ కమాండెంట్-అకౌంట్స్ అధికారిగా కెప్టెన్ పి.విజయ, క్యాంప్ శిక్షణ అధికారిగా లెఫ్టినెంట్ ఆర్.మహేందర్ రెడ్డి, క్యాంప్ అడ్జటెంట్ గా లెఫ్టినెంట్ యాదగిరి వ్యవహరించనుండగా, గీతం తరఫున ఎన్ సీసీ కేర్ టేకింగ్ ఆఫీసర్ ఎస్.అజయ్ కుమార్ పాల్గొననున్నారు.క్యాంపులో ఉన్న తమ పిల్లలను చూడాలనుకునే తల్లిదండ్రులకు సాయంత్రం 6.00 నుంచి 6.30 వరకు మాత్రమే అనుమతి ఉంటుందని స్పష్టీకరించారు. క్యాంపు జరిగినన్ని రోజులు క్యాడెట్లకు అవసరమైన వైద్య సదుపాయాన్ని కల్పిస్తామని, అయితే ఎటువంటి సెలవు మంజూరు చేయబోమన్నారు. ఈ శిక్షణా శిబిరం ఒక సుసంపన్నమైన అనుభవాన్ని అందిస్తుందని, దేశానికి సేవ చేయడానికి, బాధ్యతాయుతమైన పౌరులుగా, భవిష్యత్తు నాయకులుగా ఎదిగేందుకు క్యాడెట్లను శారీరక, మానసిక, నైతిక బలాలతో సన్నద్ధం చేస్తుందని అభిలషిస్తున్నారు.

## సిపిఐ పట్టణ కార్యదర్శిగా బూర వెంకటేశ్వర్లు.

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట పట్టణ సిపిఐ కార్యదర్శిగా పట్టణానికి చెందిన బూర వెంకటేశ్వర్లు రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ ఆదివారం జరిగిన సిపిఐ పట్టణ నాలుగో మహాసభలో తనతో కలిపి 22 మంది కౌన్సిల్, మరియు పట్టణ కార్యవర్గ గా 14 మంది సభ్యులను ఎన్నుకున్నట్లు తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# దుబారా పథకాలను సమీక్షించాలి !

## సంపాదకీయం...

**ఈ మధ్య తెలుగు రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు ఆదాయం పెంచడమెలా అన్న దానిపై అధికారులతో వరుస సమీక్షలు చేశారు. ఆదాయాలు తెచ్చిపెట్టే శాఖల్లో అలసత్వం లేకుండా చూడాలని, అవసరమైతే ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఉపయోగించాలని సూచించారు. ఉన్న ఆదాయాలను ఎకాకెకిన డబుల్ కావాలని కోరుకుంటున్నారు. ఎందుకంటే వీరు ఓటు బ్యాంక్ కోసం అమలు చేస్తున్న పథకాలకు నిధులు కావాలి. చేసిన అప్పులకు వడ్డీలు కట్టాలి. ప్రస్తుతం ఇరు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న టాస్క్ ఇదే..రోడ్లు వేయడం, ఆస్పత్రులు కట్టడం, విద్యారంగానికి కేటాయింపులు పెంచడం,ఉద్యోగ ఖాళీలను పూర్తిగా భర్తీ చేయడం వంటివన్నీ తదుపరి ప్రాధాన్యంలో ఉన్నాయి. అప్పులకు వడ్డీలు కట్టడం, జీతాలు, పెన్షన్లు ఇవ్వడంతోనే ప్రభుత్వాల పనితీరు సరిపోతోంది.**

కొత్త పథకాలు. ఆలోచనలు లేకుండా పోతున్నాయి. దీనికంతటికీ గుదిబండ పథకాలు,పెన్షన్లే ప్రధాన కారణమని చెప్పుకోవాలి. అయితే ఆదాయం పెరగాలని చూస్తున్న ముఖ్యమంత్రులు ఖర్చులను తగ్గించుకోవడం, దుబారాలు తగ్గించడం, గుదిబండ పథకాలను పక్కన పెట్టడంపై ఆలోచన చేయడం లేదు. ప్రధానంగా తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వం అందచేస్తున్న కిలో రూపాయి బియ్యం పథకం గుదిబండగా మారింది. ఇటీవల ఇంటింటికి బియ్యం సరఫరా పేరుతో జరిగిన దోపిడీకి ఎపి ప్రభుత్వం అడ్డుకట్ట వేసింది. ఇచ్చే రూపాయి బియ్యం కూడా వాహనాల ద్వారా ఇంటింటికి పంపిణీకి గత జగన్ ప్రభుత్వం చేపట్టగా దానిని ఇటీవల కూటమి ప్రభుత్వం రద్దు చేసింది. గుడ్డిలో మెల్ల అన్నచందంగా ఇది కొంత ఆదా అయినట్లే భావించాలి. అలాగే దీనివల్ల లబ్దిపొందుతున్న వారిలో ఎంతమంది అర్హులో గుర్తించడం లేదు. గుడ్డిగా బియ్యం సరఫరా చేస్తున్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కనీసం సగం కార్డుదారులు అనర్హులని ఏ గ్రామం వెళ్లినా ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇలాంటి వారిని ఏరివేస్తే సగం భారం తప్పుతుంది. కానీ ఓట్లతో ఇమిడివున్న పథకం కావడంతో పాలకులు దీనిజోలికి పోవడం లేదు. పేదలకు పట్టెడన్నంపెట్టాల్న సంకల్పంతో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆరామారావు 1983 ఉగాది రోజు ప్రారంభంచారు. పేదలకు అన్నం పెట్టాలన్న ఆలోచనతో ఉమ్మడి ఎపిలో కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని ప్రవేశ పెట్టారు.



దాదాపు 42 ఏళ్ల కిందటి మాట. కానీ ఇప్పుడు అదే బియ్యం ధర 40 నుంచి 50కిచేరింది. కానీ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కిలో రూపాయకే బియ్యం ఇస్తున్నారు. ఈ బియ్యాన్ని అమ్ముకోవడం, వ్యాపారం చేసుకోవడం అన్నది జరుగుతోంది. చాలామంది హోటళ్లకు అమ్ముకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం దీనిపై దాదాపు 26రూపాయలకు పైగానే సబ్సిడీ ఇస్తోంది. ఇలా ఖర్చుతో కూడుకున్న పథకం అమలు చేయడం ఎంతవరకు న్యాయం. ప్రజల డబ్బును దుబారా చేస్తున్న ఈ పథకం విధానాన్ని సమీక్షించాలి. ఆదాయ పథకాలపై కాకుండా దుబారా పథకాలపైనా సమీక్షిస్తే నిజాయితీ తెలుస్తుంది. పక్కదారి పడుతున్న పథకంపై కన్నేయాల్సిందే. నిరుపేదలకు ఉచిత పథకాలపై సమీక్షించ కుంటే తెలుగు రాష్ట్రాల్లో ఆర్థికమాంద్యం కూడా తీవ్ర ప్రభావం చూపగలదు. ప్రజలు చెమటోడ్చి పన్నుల రూపంలో కట్టిన డబ్బులు వృధా పథకాలతో దుబారా చేస్తున్న పథకాలకు చరమగీతం పలకాలి. ప్రజల డబ్బులకు జవాబుదారీగా ఉండాల్సిన పాలకులు తమకు అనుగుణంగా, ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం పథకాలను కొనసాగించడం సరికాదు. నిరుపేదల కడుపు నింపడానికి పంపిణీ చేయాల్సిన రాయితీ బియ్యం యథేచ్ఛగా నల్ల బజారుకు తరలి అక్రమార్కుల జేబులు నింపుతోంది. సిబ్బంది కొరత, కొరవడిన తనిఖీలకు ప్రజల అమాయకత్వం జత కలవడంతో ప్రజా పంపిణీ వ్యవస్థ గాడి తప్పింది. బియ్యం అక్రమ రవాణా చేయడం నిత్యకృత్యంగా మారినా అరికట్టాల్సిన అధికారులు చేష్టలుడిగి ప్రేక్షక పాత్రకు పరిమితమవు తున్నారు. ఈ పథకాన్ని సక్రమంగా అమలు చేస్తే కనీసం ఓ వేయికోట్లు నెలకు ఆదా అవుతాయని ప్రజలు కూడా అంటున్నారు. కొందరు డీలర్లు కార్డులను తమ వద్దే ఉంచుకొని బియ్యాన్ని స్వాహా చేస్తూ రాష్ట్రాలను దాటిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. అమాయక ప్రజలు చేసేది లేక ఆవేదన చెందుతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆనాటి ముఖ్యంత్రి ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాలకు బియ్యం అందచేయాలన్న లక్ష్యంతో కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని అమలు చేశారు. ఆనాడది సంచలన నిర్ణయంగా నిలిచింది. ఆ తరవాత చంద్రబాబు సిఎం అయ్యాక దానిని ఐదు రూపాయలకు పెంచారు. దీంతో కొంత దుబారా తగ్గిందనే చెప్పాలి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మళ్లీ కిలో రెండు రూపాయలకు చేశారు. ఇలా చేయడం వల్ల కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాలు దాగి ఉన్నాయి. దీనిని కిరణ్ కుమార్ రెడ్డి సర్కార్ కిలో రూపాయికే మార్చడం ద్వారా దుబారాకు తెరలేపారు. కిలో రూపాయికి బియ్యం ఇవ్వడం వల్ల ఏదో ఘనకార్యం చేశామని గొప్పగా ప్రకటించుకున్నారు. తెలంగాణలో మరో అడుగు ముందుకేసి ఇప్పుడు సన్నబియ్యం సరఫరా చేసి గొప్పలు చెప్పుకుంటున్నారు. పేదవారి ఇంట్లో సన్నబియ్యంతో భోజనం చేశామని మంత్రులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్పలు చెబుతున్నారు.

రూపాయికి కొత------÷ఖర కూడా లభించని ఈ రోజుల్లో ఇంకా ఈ పథకాన్నికొనసాగించడం ఆర్థిక భారం తప్ప మరోటి కాదు. చంద్రబాబు మరో అడుగు ముందుకు వేసి దీనిని కూడా నగదు బదిలీగా మార్చాలని చూస్తున్నారు. అంటే నేరుగా డబ్బులు పందేరం చేయడమన్న మాట. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి ఉండదు. ఓట్ల కోసం ఎంతకైనా తెగిస్తారనడానికి ఈ ఒక్క పథకం చాలు. ఆర్థిక మందగమనం నేపథ్యంలో అనేక పథకాలను సమీక్షించాల్సి ఉంది. ఆదాయాలు తెచ్చే శాఖలపై కాదు..ఆదాయాలు పోతున్న శాఖలపైనా సమీక్షించాలి. కిలో బియ్యం పథకంతో పాటు, పేదలకు ఇస్తున్న పెన్షన్లు తదితర పథకాలను కూడా సమీక్షించాలి. ఖచ్చితంగా నిరుపేదలకే పథకాలు అమలయ్యేలా చూడాలి.

## దళిత రత్న అవార్డు అందుకున్న రేవెల్ల రాజేష్...



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవము 2025 సంవత్సరానికి గాను తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ (జయంతి ఉత్సవాల కమిటీ) ఇటుక రాజు మాదిగ, అలాగే తెలంగాణ రాష్ట్ర 57 ఉపకులాల ఐక్యవేదిక అధ్యక్షుడు చింతల రాజలింగం ఆధ్వ ర్యం లో ఏర్పాటుచేసిన దళిత రత్న అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గము నుండి కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ రేవెల్ల రాజేష్ ని ఎంపిక చేయడం జరిగింది, కుల పరంగా జాతి పరంగా, వర్ణ వివక్ష లేకుండా రాజకీయపరంగా తనదైన శైలిలో ముందుకు దూసుకెళ్తూ, ప్రజలకు చేదోడుగా వాదోడుగా ఉంటూ, అనేకమైన టువంటి ప్రజా సంకల్ప యాత్రలలో పాల్గొని ఆయన చేసిన పనులను ప్రశంసిస్తూ, అభినందిస్తూ, తన పనిని గుర్తిస్తూ, యావత్ తెలంగాణ రాష్ట్ర మాల,మాదిగ, దాని ఉపకులాల యొక్క ఆధ్వర్యంలో, దళిత రత్న అవార్డు వారికి అందివ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో ఇటుక రాజు మాట్లాడుతూ (వర్కింగ్ చైర్మన్) యువత జాతి కోసం ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తూనే సమాజాన్ని మేల్కొల్పాలని ఆయన పిలుపునివ్వడం జరిగింది ఉపకులాల నాయకుడు చింతల రాజలింగం మాట్లాడుతూ రాబోయే రోజులలో ఉపకులాల చైర్మన్ పదవిని కాంక్షించి ప్రజలకు మేలు చేసే విధంగా ముందుకు నడవాలని ఆయన కోరారు. రేవెల్లె రాజేష్ మాట్లాడుతూ ఈ అవార్డు తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు.

## మల్లిఖార్జున అప్పాజీ స్వామి ఆశీస్సులను పొందిన ఆంధ్రజ్యోతి పోటో గ్రాఫర్ కుమార్

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి.**



. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ , ఆంధ్రప్రభ పత్రిక శేరిలింగంపల్లి జోన్ ఇంచార్జీ హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ నివాసం కి విచ్చేసిన కర్ణాటక రాష్ట్ర ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త మల్లిఖార్జున అప్పాజీ స్వామి ని శేరిలింగంపల్లి ఆంధ్ర జ్యోతి దినపత్రిక పోటో గ్రాఫర్ కుమార్ స్వామి వారి కలిసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది ఆర్.కుమార్ మాట్లాడుతూ స్వామి వారినికలిసి ఆశీర్వాదం తీసుకోవడం ఆనందం కలిగించింది అని ధార్మిక సేవలు, స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కొండా విజయ్ నివాసం కి రావడం చాలా సంతోషకరమైన విషయం అని తెలిపారు.

## సింధూ హాస్పిటల్ వారి ఉచిత హెల్త్ క్యాంప్...



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియాపూర్ డివిజన్ లక్ష్మీ నగర్ శ్రీ నాగసాయి దేవాలయంలో బీజేపీ ఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి విజేందర్ సింగ్ ఆధ్వర్యంలో సింధూ హాస్పిటల్ వారు హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది,లక్ష్మీ నగర్ , ఓంకార నగర్ బస్తీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొని , రక్త పరీక్షలు , ఇతర ఆరోగ్య పరీక్షలు చేసుకొని, డాక్టర్ గారినీ సంప్రదించి , వారి సూచన మేరకు హాస్పిటల్ లో మెరుగైన వైద్యం అతి తక్కువ ఖర్చుతో చేస్తామని వారు తెలిపారు, ముఖ్యంగా నిరుపేదలకు ఈ హెల్త్ క్యాంప్ ఎంతగానో తోడ్పాటును ఇచ్చింది . ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు రాచమల్ల నాగులు గౌడ్ , మియాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్,హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ , దేవాలయ కమిటీ చైర్మన్ పర్నంది నాగులు , బీజేపీ మాజీ అధ్యక్షులు మాణిక్ రావు , బీజేపీ నాయకులు గణేష్ ముదిరాజ్ , రత్నకుమార్ , ప్రభాకర్ , పత్తి భాషా శివ , శ్రీనివాస్ , రాము , మల్లేష్ మరియు ఇతరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం ఎర్రజెండాతోనే సాధ్యం...!

**ఈ దోపిడీ ఉన్నంతకాలం ఎర్రజెండా సజీవంగానే ఉంటుంది...!!**

**ఎర్రజెండాతో పెట్టుకుంటే కాలగర్భంలో కలిసి పోతారు...!!!**

**గబ్బెట గోపాల్ రెడ్డి స్థూపం ఆవిష్కరణ సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ...!!!!**

**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు జనగామ నియోజకవర్గ మొట్టమొదటి శాసనసభ్యులు కామ్రేడ్ గంగసాని (గొబ్బెట) గోపాల్ రెడ్డి స్మారక స్తూపం బచ్చన్నపేట మండలం గోపాల్ నగర్ గ్రామ చౌరస్తాలో సిపిఎం ఆధ్వర్యంలో నిర్మాణం చేయడం జరిగింది. అట్టి స్థూపాన్ని ఆవిష్కరించడానికి ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జగ్గుల జాన్ వెస్లీ ముఖ్యఅతిథిగా హాజరై.... గంగసాని గోపాల్ రెడ్డి స్థూపాన్ని ఆవిష్కరించారు. అనంతరం గోపాల్ నగర్ చౌరస్తా నుండి... బచ్చన్నపేట చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి... గాంధీ సెంటర్ వద్ద బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బహిరంగ సభకు గోపాల్ నగర్ శాఖ కార్యదర్శి పర్వతం నరసింహులు అధ్యక్షతన వహించగా... ముఖ్య అతిథులుగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పాల్గొని మాట్లాడుతూ... నాడు సాగిన తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో గబ్బెట గోపాల్ రెడ్డి కీలక భూమిక పోషించి ఎర్రజెండా నాయకత్వంలో తెలంగాణ ప్రాంతంలో భూస్వాముల భూములు గుండి పది లక్షల ఎకరాల భూమిని అంచిన చరిత్ర ఎర్రజెండాది అన్నారు. గబిడ గోపాల్ రెడ్డి ఆంధ్రమసభలో సభ్యునిగా ఉండి ఈ బచ్చన్నపేట ప్రాంతంలో ఇళ్ల స్థలాలు సాగు భూములు పంచి పెట్టిన గొప్ప మహానేత గోపాల్ రెడ్డి అన్నారు. జనగామ నియోజకవర్గానికి



మొట్టమొదటి శాసనసభ్యులుగా ఎన్నికై జనగామ ప్రాంత ప్రజలకు తినలేని సేవలు అందించినటువంటి గొప్ప జాగ సీలి గోపాల్ రెడ్డి అన్నారు. ఈ దోపిడీ ఉన్నంతకాలం ఎర్రజెండా ప్రజల కోసం ప్రజా పోరాటాలు నిర్వహిస్తూనే ఉంటుందన్నారు. ఎర్రజెండాతో పెట్టుకున్న వారు కాలగర్భంలో కలిసిపోయిన ఘటనలు అనేకం ఉన్నాయన్నారు. రాబోవు కాలం అంతా ఎర్ర జెండా రాజ్యమే అని వారన్నారు. ఆనాటి అమరవీరుల త్యాగాలను వారి పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించడం కోసమే ఇలాంటి స్తూపాలు నెలకొల్పుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి అబ్బాస్ మాట్లాడుతూ... ఆపరేషన్ కగార్ పేరుతో అడవి సంపదను బిజెపి ప్రభుత్వం ఆదానే అంబానీలకు కట్టబెట్టి ప్రయత్నంలో ఆదివాసులపై అకారణంగా కాల్పులు జరుపుతూ ఎన్కౌంటర్ పేరుతో గిరిజనులపై ఆదివాసులను పొట్టన పెట్టుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా ఆపరేషన్ కగారును వెంటనే నిలిపివేయాలని ఆదివాసుల భూములను రక్షించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, ఇర్రి అహల్య, బొట్ల శేఖర్, బచ్చన్నపేట మండల ఇన్చార్జి సుంచు విజేందర్, జిల్లా కమిటీ సభ్యులు జోగు ప్రకాష్, మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, జిల్లా కమిటీ సభ్యురాలు ఎండి షబానా, జిల్లా నాయకులు గుండె బోయిన రాజు, మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్ రెడ్డి, అన్న బోయిన రాజు, తాడెం రాములు, భైరగొని బల రాములు, ఎంజ ఎల్లయ్య, మన్నే లక్ష్మి, కల్పన, రామగళ్ళ అశోక్, కడకంచి బాలరాజ్, గంధ మల్ల మనోహర్, గంధ మల్ల నరసింహ స్వామి, కనకయ్య, రవి, బాలరాజు, కర్రే రాములు, అన్నబోయిన శీను, రాజేశ్వరి, పొన్నాల రాజవ్వ, చొక్కామ్ సులోచన తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



## హ్యాట్రిక్ విజయంతో టోర్నీని ముగించిన సన్?రైజర్స్

**అక్షిత ప్రతినిధి :**

ఐపీఎల్? 2025లో భాగంగా కోల్?కతా నైట్?రైడర్స్?తో జరిగిన మ్యాచ్?లో సన్?రైజర్స్ హైదరాబాద్ విజృంభించింది. బ్యాటింగ్?తో భారీ టార్గెట్?ను నిర్దేశించి బౌలింగ్?లో కూడా అదరగొట్టింది. దీంతో కొండంత లక్ష్యాన్ని చేరుకోలేక కోల్?కతా చతికలపడింది. 168 పరుగులకే ఆలౌట్ అయింది. 110 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. అయితే ఇప్పటికే రెండు జట్లు కూడా ప్లేఆఫ్స్? రేసు నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. హ్యాట్రిక్ విజయంతో టోర్నీని ముగించింది సన్?రైజర్స్ జట్టు. తొలుత సన్‌రైజర్స్ హైదరాబాద్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 278 పరుగులు చేసింది. హెన్రిచ్ క్లాసెన్ (105లిబీ 39 బంతుల్లో 6 ఫోర్లు, 9 సిక్స్‌లు) శతకంతో దుమ్మురేపాడు. ట్రావిస్ హెడ్ (76బీ 40 బంతుల్లో 6 ఫోర్లు, 6 సిక్స్‌లు) అదరగొట్టాడు. అభిషేక్ శర్మ (32బీ 16 బంతుల్లో 4 ఫోర్లు, 2 సిక్స్‌లు) క్రీజులో ఉన్నంతసేపు కూడా మెరుపులు మెరిపించాడు. ఇషాన్ కిషన్ (29బీ 20 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) ఆకట్టుకున్నాడు. కోల్‌కతా బౌలర్లలో సునీల్ నరైన్ 2, వైభవ్ అరోరా ఒక వికెట్ పడగొట్టారు. కొండంత లక్ష్యఛేదన కోసం బరిలో దిగిన కోల్?కతా నైట్?రైడర్స్ జట్టు, 18.4 ఓవర్లలో 168 పరుగులకు ఆలౌటైంది. మనీశ్ పాండే (37) టాప్ స్కోరర్?గా నిలిచాడు. హర్షిత్ రాణా (34లి) పరుగులు రాబట్టాడు. ఓపెనర్ సునీల్ నరైన్ (31బీ 16 బంతులలో 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) కాస్త దూకుడుగా ఆడినా దాన్ని భారీ ఇన్నింగ్స్‌గా మాత్రం మలచలేకపోయాడు. అజింక్య రహానె (15), అంగ్‌క్రిష్ రఘువంశీ (14), రమణ్‌దీప్ సింగ్ (13), క్వింటన్ డాకాక్ (9), రింకు సింగ్ (9) తమ ఇన్నింగ్స్?తో నిరాశపరించారు. రస్సెల్ గోల్డెన్ డకౌటయ్యాడు. సన్?రైజర్స్ బౌలర్లలో జయదేవ్ ఉనద్కత్?, ఇషాన్ మలింగ, హర్ష్? దూబే తలో మూడు వికెట్లు పడగొట్టారు. తమ జుట్టు విజయంలో కీలక పాత్ర పోషించారు.

# శ్రేయస్ కు అన్ని ఫార్మాట్లు ఆడే సత్తా ఉంది

## శ్రేయస్ అయ్యర్‌ను ఎంపిక చేయకపోవడంపై సెహ్వాగ్ సెలక్షన్ కమిటీపై సెహ్వాగ్ ప్రశ్నల వర్షం

**అక్షిత ప్రతినిధి :**



వచ్చే నెలలో ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనున్న ఆటగాళ్ల జాబితాను బీసీసీఐ ప్రకటించింది. రోహిత్ శర్మ స్థానంలో టెస్టు సారథిగా శుభ్‌మన్ గిల్ పేరును ప్రకటించారు. ఫాం కోల్పోయి తంటాలు పడుతున్న రిషబ్ పంత్‌పై మేనేజ్మెంట్ నమ్మకం ఉంచి వైస్ కెప్టెన్సీ ఇచ్చింది. మరోవైపు భారత్ నుంచి రెండో ట్రిపుల్ సెంచరీ వీరుడు కరుణ్ నాయర్‌కు 8 ఏళ్ల తర్వాత జట్టు నుంచి పిలుపు వచ్చింది. యంగ్ ఓపెనర్ సాయి సుదర్శన్ సహాలు పలువురు యువ ఆటగాళ్లను జట్టులో చేర్చారు. అయితే, అనూహ్యంగా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్‌కు ఇంగ్లాండ్ పర్యటించిన జట్టులో చోటు దక్కలేదు. అతడు అత్యుత్తమంగా ఆడుతున్నా ఎందుకు ఎంపిక చేయలేదని ప్రశ్నలు తలెత్తున్నాయి. అజిత్ అగర్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీని అభిమానులు, మాజీ క్రికెటర్లు సైతం అయ్యర్‌ను ఎంపిక చేయకపోవడంపై ప్రశ్నిస్తున్నారు. తాజాగా వీరేంద్ర సెహ్వాగ్ సైతం అయ్యర్ కు మద్దతుగా నిలిచి ప్రశ్నలు లేవనెత్తాడు. ఇంగ్లాండ్ పర్యటన నుంచి శ్రేయస్ అయ్యర్‌ను మినహాయించడంపై మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ బీసీసీఐని ప్రశ్నించాడు. టెస్ట్ జట్టులో అయ్యర్‌ను ఎంపిక చేయకపోవడంపై క్రికబజ్‌తో సెహ్వాగ్ మాట్లాడుతూ, "ఖచ్చితంగా అతనికి ఎక్కువ గుర్తింపు దక్కలేదు. పంజాబ్ జట్టును ఐపీఎల్ లో ముందుండి నడిపిస్తున్నాడు. గత సీజన్లో కోల్‌కతాను విజేతగా నిలిపాడు అయ్యార్. ఐపిఎల్ సీజన్ లో రాణించకపోవడంతో రిషబ్ పంత్‌కు కెప్టెన్సీ దక్కలేదని మనోజ్ తివారి అన్నాడు. కానీ శ్రేయర్ అయ్యర్ సీజన్ అద్భుతంగా ఉంది. ఇటీవల భారత జట్టులో కం బ్యాక్ ఇచ్చాక మంచి ఇన్నింగ్స్ ఆడాడు.



ఇప్పుడు ఐపీఎల్‌లో అతను పంజాబ్ కెప్టెన్ కూడా. అలాంటి బ్యాటర్ టెస్ట్ క్రికెట్‌లో మాత్రం ఎందుకు ఆడలేడు? అతను ఖచ్చితంగా మూడు ఫార్మాట్లలోనూ ఆడగల ప్లేయర్" అని అన్నారు. ఐపిఎల్ సీజన్ 18లో అత్యుత్తమ ఫామ్‌లో ఉన్న బ్యాట్స్‌మెన్లలో శ్రేయస్ అయ్యర్ ఒకరు. ఈ సీజన్‌లో 13 మ్యాచ్‌ల్లో 488 పరుగులు చేశాడు. 2014 తర్వాత సుదీర్ఘ కాలానికి మొదటిసారిగా పంజాబ్ కింగ్స్ ప్లేఆఫ్స్‌కు చేరుకుంది. అది అయ్యర్ కెప్టెన్సీలోనే జరిగింది. కనుక అయ్యర్‌ను ఇంగ్లాండ్ పర్యటనకు ఎంపిక చేయాల్సి ఉండేదన్నారు. మంచి ఫామ్‌లో ఉన్నప్పుడు, ఆటగాళ్లను ఆ పర్యటనకు తీసుకెళ్లడం మంచిది. అప్పుడు వారు మంచి ప్రదర్శన చేసే అవకాశం ఉంది. తాను అయ్యర్‌ను అతన్ని టెస్ట్ జట్టులో ఉండాలని భావిస్తున్నను. ఇలాంటి ఇద్దరు, ముగ్గురు ఆటగాళ్లు ఉంటే, ప్రత్యర్థి జట్టు టెన్షన్, భయం కలుగుతుంది. ఇంగ్లాండ్ ఓవర్ కు 6, 7 పరుగుల వేగంతో ఆడుతుంది. భారత జట్టు 4–5 పరుగులతో ఆడినా, వారిపై ఒత్తిడి తెచ్చే అవకాశం ఉందని సెహ్వాగ్ అన్నాడు. అయ్యర్ 2021లో టెస్ట్‌లో అరంగేట్రం చేశాడు. ఫిబ్రవరి 2024లో ఇంగ్లాండ్‌తో తన చివరి టెస్ట్ ఆడాడు. ఈ మధ్యలో అతను 14 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు, వాటిలో 36.86 సగటుతో 811 పరుగులు చేశాడు. ఈ ఫార్మాట్‌లో అతను ఒక శతకం, 5 అర్ధశతకాలు చేశాడు.

# లాకర్ కావాలా నాయనా.. ?

## ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో చార్జీలెంత?

**అక్షిత ప్రతినిధి :**

నగలు, డాక్యుమెంట్ల వంటి విలువైనవాటి కోసం నమ్మదగిన బ్యాంకింగ్ సేవల్లో సేఫ్ డిపాజిట్ లాకర్లదే కీలకపాత్ర. అందుకే ఇటీవలికాలంలో వీటికి ఆదరణ, ప్రాధాన్యత పెరుగుతూ ఉన్నాయి. ఇండ్లలో భద్రత అంతంతమాత్రంగా ఉండటం కూడా ఈ లాకర్ల గిరాకీని అమాంతం పెంచేసింది. మరి లాకర్లలో ఏయే రకాలుంటాయి? వాటికి వర్తించే చార్జీలు ఎలా ఉంటాయి? అన్న వివరాలు తెలుసా? అయితే మీ కోసమే ఇది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ), పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ) వంటి ప్రభుత్వ రంగ బ్యాంకులు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ వంటి ప్రైవేట్ రంగ బ్యాంకుల్లో లాకర్లు, వాటి చార్జీల గురించి తెలుసుకుందాం.

### ఇదీ సంగతి..

లాకర్ పరిమాణం, గ్రామీణ, పట్టణ, నగర, మెట్రో నగరాలనుబట్టి లాకర్ల చార్జీలు మారుతూ ఉంటాయి. బ్యాంక్ పాలసీలపైనా ఇవి ఆధారపడి ఉంటాయి. ఆయా బ్యాంకుల్లో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) కూడా అదనంగా పడుతుంది. ఇక అటు ఖాతాదారులు, ఇటు బ్యాంకర్లు లాకర్ల విషయంలో బాధ్యతాయుతంగా ఉండాల్సి ఉంటుంది. షరతులు వర్తిస్తాయి. లాకర్లు అందుబాటులో ఉంటేనే ఖాతాదారులకు బ్యాంకులు ఇవ్వడం జరుగుతుంది. కస్టమర్‌కు లాకర్ ఇవ్వాలా? వద్దా? అన్నది బ్యాంక్ శాఖదే తుది నిర్ణయం.

### ఎస్బీఐలో..

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో వన్–టైమ్ లాకర్ రిజిస్ట్రేషన్ ఫీజు చిన్న, మధ్యశ్రేణికిగాను రూ.500 (జీఎస్టీ అదనం) ఉంటుంది. భారీ, అతి భారీ లాకర్లకు ఈ ఫీజు రూ.1,000 (జీఎస్టీ అదనం)గా ఉన్నది. అలాగే లాకర్ సైజునుబట్టి వార్షిక చార్జీలు రూ.2,000 నుంచి రూ.12,000 వరకు ఉన్నాయి.

### హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో..


ఒకే నగరం లేదా ప్రాంతంలో ఉన్నప్పటికీ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ శాఖల్లో లాకర్ చార్జీలు వేర్వేరుగా ఉంటున్నాయి. అద్దెలు వార్షిక ప్రాతిపదికన చెల్లించాలి. అలాగే అడ్వాన్స్‌లూ ఉంటాయి. లాకర్ పరిమాణాన్నిబట్టి, బ్యాంక్ శాఖ, మెట్రో, అర్బన్, సెమీ–అర్బన్, గ్రామీణ ప్రాంతాల ఆధారంగా లాకర్ చార్జీలు వర్తిస్తాయి. కాబట్టి లాకర్ అవసరమనుకున్నవారు సమీపంలోని హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ శాఖను సంప్రదించడం ఉత్తమం. లాకర్‌నుబట్టి కనిష్ఠంగా రూ.1,100, గరిష్ఠంగా రూ.20,000 చార్జీలుంటాయి. ఇక చార్జీలపై 18 శాతం జీఎస్టీ కూడా పడుతుంది.

### ఐసీఐసీఐ బ్యాంక్‌లో..

ఐసీఐసీఐ బ్యాంక్.. ఒకే నగరం, ప్రాంతంలో ఉన్నా లాకర్ అద్దె చార్జీల్లో వ్యత్యాసం కనిపిస్తుంది. కాబట్టి లాకర్ సైజ్, బ్యాంక్ ఉన్న చోటునుబట్టి చార్జీలుంటాయి. లాకర్ అద్దెను వార్షిక ప్రాతిపదికన తీసుకుంటారు. అడ్వాన్స్ ఇవ్వాల్సి ఉంటుంది. లాకర్ అగ్రిమెంట్‌లో నిబంధనలు, షరతులు ఉంటాయి. వీటికి లోబడి కస్టమర్లు నడుచుకోవాలి.

### పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో..

పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో గ్రామీణ, పట్టణ శాఖల్లో వన్–టైమ్ లాకర్ రిజిస్ట్రేషన్ ఫీజు రూ.200గా ఉన్నది. నగర, మెట్రో నగరాల్లో రూ.500. వార్షిక చార్జీలు లాకర్ సైజునుబట్టి రూ.1,250 నుంచి రూ.10,000 వరకు ఉంటాయి.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

## జీడీపీ గణాంకాలే దిక్సూచి

**అక్షిత ప్రతినిధి :**

దేశీయ స్టాక్ మార్కెట్లలో అల్లకల్లోలం కొనసాగుతున్నది. జాతీయ, అంతర్జాతీయ పరిణామాలు మదుపరులను ప్రభావితం చేస్తున్నాయి. గత వారం స్టాక్ మార్కెట్లు తీవ్ర ఒడిదొడుకుల నడుమ నష్టాలనే మూటగట్టుకున్నాయి. అంతకుముందు వారం ముగింపుతో చూస్తే బీఎస్‌ఈ ప్రధాన సూచీ సెన్సెక్స్ 609.51 పాయింట్లు లేదా 0.74 శాతం కోల్పోయి 81,721.08 వద్ద స్థిరపడింది.ఎన్ఎస్‌ఈ సూచీ నిఫ్టీ 166.65 పాయింట్లు లేదా 0.66 శాతం పడిపోయి 24,853.15 దగ్గర ముగిసింది. దీంతో ఈ వారం కూడా సూచీలు హెచ్చుతగ్గులకు లోనుకావచ్చున్న అంచనాలైతే ఉన్నాయి. ఈ జనవరి–మార్చి , 2024–25కుగాను దేశ జీడీపీ గణాంకాలు ఈ నెల 30న విడుదలవుతున్నాయి. దీంతో సహజంగానే ట్రేడింగ్ ప్రభావితం కానున్నది.

### గమనిక..

స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే పూర్తి బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్.



# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి......

## కాంగ్రెస్ నాయకులు కందుల కోటేశ్వరరావు పిల్లుట్ల శ్రీనివాస్




**కోదాడ అక్షిత ప్రతినిధి**

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోదాడ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు పిల్లుట్ల శ్రీనివాస్,బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు లామ్ దేవరాజ్ లు అన్నారు. కోదాడ పట్టణంలోని స్థానిక సీసీ రెడ్డి పాఠశాలలో కోదాడ బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి బాస్కెట్ బాల్ పోటీలను వారు ముఖ్య అతిథిలుగా పాల్గొని ప్రారంభించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉద్యోగాల్లో క్రీడ కోటాలో అవకాశాలు పొందవచ్చు అన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు జరిగిన పోటీలలో ప్రథమ స్థానంలో నల్గొండ జట్టు, ద్వితీయ స్థానంలో కోదాడ జట్టు, తృతీయ స్థానంలో హుజూర్నగర్ జట్టులు నిలిచాయి. ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు మేమెంటోళతోపాటు మెడల్స్ ను అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కోదాడ బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షులు లామ్ దేవరాజు, కాంగ్రెస్ నాయకులు పిల్లుట్ల శ్రీనివాస్, దాత కందుల చంద్రశేఖర్, ఫాదర్ తుమ్మ జోసెఫ్ రెడ్డి, బొలిశెట్టి రాము, ఎబినేజర్, వినయ్ భాస్కర్, హేమంత్ సాయి, అర్జున్, గోపి, రామన్న, బాస్కెట్ బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఆర్టీఐ రాష్ట్ర కమిషనర్, కమిషనర్లకు శాలువాతో సత్కరించిన స.హా.చట్టం సభ్యులు

**గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించాలి**

**ఆసక్తి కల మహిళలకు యువకులకు అరుదైన అవకాశం కల్పించాలి**

**సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోర్ర కిషన్ నాయక్**

**దేవరకొండ / అక్షిత ప్రతినిధి :**







హైదరాబాదులోని సోమవారం సమాచార హక్కు చట్టం భవన్ లో తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్ లు పీవీ శ్రీనివాసరావు, దేశాల భూపాల్, బోరెడ్డి అయోధ్య రెడ్డి,మొహ్సినా పర్వీన్, వైష్ణవికి సమాచార హక్కు చట్టం సభ్యులు అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ మాట్లాడుతూ సమాచార ప్రధాన కమిషనర్ సమాచార కమిషనర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసుకొని మాట్లాడారు ప్రజలలో సమాచార హక్కు చట్టం గురించి మరింత అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ప్రశ్నించే అధికారం ప్రతి మానవుని హక్కు అని ప్రభుత్వాధికారులు ప్రజలకు మరింత చేరువగా పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామాలలో తాండాలలో సమాచార హక్కు చట్టంపై రానున్న రోజుల్లో అవగాహన సదస్సులు మరింత చేరువయ్యే దిశగా ఏర్పాటు చేస్తామని తెలిపారు. అంతేకాకుండా సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ప్రజల కోసం ఎల్లప్పుడు తోడ్పడుతుందని ప్రజలకు అవసరమైన సలహాలు సూచనలు ఇవ్వడంతో పాటు వారి సమస్యలను పరిష్కరించే దిశగా చట్టం పనిచేస్తుందని ఆయన అన్నారు. అంతేకాకుండా సమాచార హక్కు చట్టం రక్షణ సమితి ఆధ్వర్యంలో ఆసక్తి కలిగిన విద్యావంతులు సామాజిక స్పృహ కలిగిన వారు పనిచేయడానికి ఈ సందర్భంగా ఆహ్వానిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం డి అజీమ్, రాష్ట్ర కార్యదర్శి పగిడిమర్రి యాదగిరి, కోశాధికారి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# పాలమాకులలో కొరవి కృష్ణ స్వామి ముదిరాజ్, పండుగ సాయన్న ముదిరాజ్ విగ్రహాల ఆవిష్కరణ...



నంగునూర్, అక్షిత ప్రతినిది:

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు. శాసన మండలి వైస్ చైర్మన్ ప్రకాష్ పాల్గొన్నారు. మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతు మండలంలో మొట్టమొదటిసారిగా పండుగ సాయన్న, కొరవి కృష్ణ స్వామి విగ్రహాలు పాలమాకుల గ్రామంలో ఆవిష్కరించుకోవడం చాలా సంతోషం అన్నారు. విగ్రహాలను ఆవిష్కరించడం ఎంత ముఖ్యమో వారిని జీవితంలో ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్లడం కూడా ముఖ్యమన్నరు. కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ గురించి బండ ప్రకాష్ ఎంతో గొప్పగా చెప్పారు. హైదరాబాద్ తొలి మేయర్ గా, ముదిరాజ్ సమాజానికి ఆయన చేసిన కృషి ఎంతో గొప్పది. పండుగ సాయన్న తన ప్రాణాలను లెక్కచేయకుండా పేదల కోసం పోరాడి చివరికి ప్రాణాలను వదిలడం ఎంతో మందికి ఆదర్శం. కానిస్టేబుల్ కిష్టయ్య ఆరోజు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణ త్యాగం చేసి చరిత్ర పుటల్లో నిలిచిపోయారు. కానిస్టేబుల్ కృష్ణయ్య విగ్రహాలు అనేక చోట్ల పెట్టుకున్నాం. కేసీఆర్ కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబాన్ని ఆదుకున్నారు. వారి కూతుర్ని డాక్టర్ చదివించారు. పాలమాకుల గ్రామంలో ముదిరాజ్ బిడ్డలు, యువత ముందుకు వచ్చి పండుగ సాయన్న, కొరివి కృష్ణ స్వామి విగ్రహాలను ఏర్పాటు చేసినందుకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# మంటగలుస్తున్న మానవీయ విలువలు

## మృతదేహాలను కుటుంబాలకు ఇవ్వకపోవడం క్రూరత్వమే

## శవాలను చూసి

## రాజ్యానికి వణుకు

## అత్యున్నత న్యాయస్థానం జోక్యం చేసుకోవాలి

## మట్టి మనిషి వేనేపల్లి పాండురంగారావు

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**



ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో నారాయణపూర్ అడవులలో మే 21 న బూటకపు ఎన్కౌంటర్ లో మరణించిన తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన మావోయిస్టుల మృతదేహాలను వారి కుటుంబాలకు అప్పజెప్పకపోవడం కేంద్ర రాష్ట్ర( చతిస్గడ్) ప్రభుత్వాల యొక్క క్రూరత్వానికి నిదర్శనమని ప్రజాసంఘాల నేతలు అన్నారు. మృతదేహాల విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అమానవీయ ఘటనను నిరసిస్తూ నల్లగొండ జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ భవన్ లో ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా సంఘాల బాధ్యులు మట్టి మనిషి వేనపల్లి పాండురంగారావు మాట్లాడుతూ రాజ్యం శవాలను చూసి కూడా వనికి పోతుందని, చనిపోయిన మృతదేహాలు కూడా పాలకులను భయపెడుతున్నాయంటే వారు ఎంత శక్తివంతులో ప్రజలు,సమాజం గమనించాలన్నారు. గుజరాత్ లో ప్రారంభించిన నరమేదాన్ని దేశం మొత్తం వ్యాప్తి చేస్తున్నారని అంధోళన వ్యక్తం చేశారు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన నంబాల కేశవరావు, నాగేశ్వరరావు, విజయలక్ష్మి,రాకేష్ సంగీత మృతదేహాలను మాత్రమే ఇవ్వకపోవడానికి గల కారణాలేమిటో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల ముందు ఉంచాలన్నారు. మృతదేహాల పట్ల రాజ్యానికి ఎందుకు ఇంత శత్రుత్వం అన్నారు. శత్రువు చనిపోయినప్పటికీ కడసారి చూడాలని సాంప్రదాయాల్లో పేర్కొనబడిందని ఆ సాంప్రదాయ మర్యాదలను కూడా కేంద్ర ప్రభుత్వం గౌరవించకపోవడం శోచనీయమన్నారు. ఐదు రోజులుగా ఆయా మృతదేహాలకు సంబంధించిన కుటుంబ సభ్యులు పడిగాపులు కాస్తున్నా చతిస్గడ్ రాష్ట్ర ప్రభుత్వం గాని, కేంద్ర ప్రభుత్వం గానీ ఇవ్వకుండా బెదిరింపులకు గురి చేస్తున్నారని ఇంతటి అమానవీయ ప్రభుత్వాలను ప్రజలు ఎండగట్టాలన్నారు. కనీసం శవాలను భద్రపరచకపోవడం ఏ సంస్కారానికి నిదర్శనం అన్నారు. మానవీయ విలువలను మానవతా దృక్పథాన్ని మనుషులను ప్రేమించడం అనే విలువలకు దయా కరుణ జాలి అని వాటిని ధ్వంసం చేయడంలో భాగంగానే కేంద్ర ప్రభుత్వం క్రూరంగా వ్యవహరిస్తుంది అన్నారు. సంస్కారాల్లోకెల్లా మృతదేహాలకు చేసే అంతిమ సంస్కారం గౌరవప్రదంగా ఉంటుందని తక్షణమే ఆ శవాలను బంధువులకు కుటుంబాలకు అప్పగించాలని డిమాండ్ చేశారు. కార్పొరేటు సామ్రాజ్యవాదం పెట్టుబడిదారుల కోసం రాజ్యం ఎంత స్థాయికైనా దిగజారుతుందనడానికి నారాయణపూర్ అమరవీరుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే ఇందుకు నిదర్శనం అన్నారు. న్యాయస్థానం జోక్యం చేసుకొని శవాలను కుటుంబాలకు అప్పగించే విధంగా ఆదేశాలు జారీ చేయాలన్నారు. శవాల పట్ల ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న దుర్మార్గపు విధానాలను ప్రజలు మేధావులు బుద్ధి జీవులు ప్రజాస్వామికవాదులందరు ఐక్యమై ప్రతిఘటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల బాధ్యులు సుధాకర్ రెడ్డి,పందుల సైదులు, రామయ్య, జానకిరామ్ రెడ్డి, పన్నాల గోపాల్ రెడ్డి,పాలడుగు నాగార్జున,కోమటిరెడ్డి అనంతరెడ్డి,,తోట నరసింహచారి,మోతుకూరి శ్రీనివాస్, ఆర్.శ్రీనివాస్, యాదగిరి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడిని కాపాడుకుందాం

**-పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పిద్దాం**

**-టిఎస్ యుటిఎఫ్ అధ్యక్షులు చావ రవి పిలుపు**

**-నమోదు కొరకు ప్రచార జాతా ప్రారంభం**

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**




తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలని ప్రభుత్వ బడులను కాపాడుకోవాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి పిలుపునిచ్చారు. సోమవారం నాడు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల నమోదు పెంపుదల కొరకు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ప్రచార జాతాను స్థానిక వైరా రోడ్ నందు జెండా ఊపి చావ రవి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉన్నారని విశాలమైన తరగతి గదులు ఆటస్థలం ఉన్నాయని తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ బడులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైన ఉన్నదని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోటు పుస్తకాలు వర్క్ బుక్కులు ఏకరూప దుస్తులు ఉచితంగా అందించబడుతున్నాయని నాణ్యమైన మధ్యాహ్న భోజనం వారానికి మూడు సార్లు కోడిగుడ్లు రాగిజావ అందిస్తున్నారని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి పిల్లలను చేర్పించి ఫీజుల భారం లేని ఉచిత విద్య పొందాలని విద్యార్థుల సమగ్ర వికాసానికి ప్రభుత్వ పాఠశాలలు దోహదపడుతాయని తెలియజేశారు. గుడి మసీదు చర్చిల నిర్మాణం కోసం ఐకమత్యంగా కదిలే ప్రజలు ఊరి బడి కోసం కూడా ఏకమై బడిని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ఉందని తెలియజేశారు. గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని టీఎస్ యుటిఎఫ్ శ్రేణులు ఈరోజు నుండి పది రోజులు పాటు ప్రచారం నిర్వహిస్తాయని తెలియజేశారు. ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారని అత్యున్నత విద్యార్హతలు కలిగిన టీచర్లు ఉంటారని తల్లిదండ్రులకు వివరిస్తామని తెలియజేశారు. తల్లిదండ్రుల ఆశను ప్రైవేటు విద్యా వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారని చదువుల నాణ్యతలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల మధ్య పెద్దగా వ్యత్యాసం లేదని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయని సంపాదనలో సగానికి పైగా పిల్లల చదువుల కోసమే ఖర్చు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందని ప్రభుత్వ బడి మూతపడితే సమాజానికి నష్టం అని మన ఊరు – మనబడి అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా మౌలిక వసతుల కల్పన మెరుగైందని తెలియజేశారు. ప్రాథమిక పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక తరగతులను ప్రారంభించటానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోందని ఏఐ ఆధారిత బోధన డిజిటల్ తరగతి గదులు లైబ్రరీ లేబరేటరీలతో పాటు ఆటపాటలతో అహ్లాదకరమైన వాతావరణంలో ప్రతి విద్యార్థి పట్ల వ్యక్తిగత శ్రద్ధతో నిపుణులైన ఉపాధ్యాయులతో ఒత్తిడి లేని చదువు అందించబడుతుందని పిల్లల మానసిక ఆరోగ్యానికి వ్యక్తిత్వ వికాసానికి అనువుగా ప్రభుత్వ పాఠశాలలు రూపుదిద్దుకుంటున్నాయని మన పిల్లలను మన ఊరి బడిలోనే చేర్పించి బడికి అవసరమైన వసతుల కల్పనకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తే తప్పనిసరిగా బడి నిలబడుతుందని తెలియజేశారు. పిల్లలకు నాణ్యమైన విద్య ఉచితంగా అందుతుంది. తల్లిదండ్రులకు ఫీజుల భారం తగ్గుతుంది. కనుక తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి భవిష్యత్తుకు భరోసా ఇవ్వాలని చావ.రవి పిలుపునిచ్చారు. నగరంలో వైరా రోడ్డు పాత బస్టాండ్ ,కొత్త బస్టాండ్ ఎన్టీఆర్ సర్కిల్ ఇల్లందు క్రాస్ రోడ్డు ఏరియాలలో తొలిరోజు ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార జాతాలో సంఘం జిల్లా అధ్యక్షులు రంజాన్ ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు నాయకులు జివి నాగమల్లేశ్వరరావు బుర్రి వెంకన్న వల్లంకొండ రాంబాబు బాణోత్ రాందాస్ లివిన్ స్టన్ ధర్మసోత్ నాగేశ్వరరావు పినపాక సురేష్ కట్టా పద్మ వి.దామోదర్ ఉద్దండ్ మంగీలాల్ నెల్లూరి వీరబాబు ఏడునూతల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ సమయంలో ఏర్పాడ్డ సంఘం తెలంగాణ జర్నలిస్టుల ఫోరం

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ సాధన కొరకు తెలంగాణ ఉద్యమ సమయంలో ఏర్పడ్డ సంఘం జర్నలిస్ట్ ఫోరం అని మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం 25 వ రజతోత్సవ పోస్టర్ ను జర్నలిస్టుల తో కలిసిఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలిదశ ఉద్యమం తర్వాత మలిదశ ఉద్యమంలో తెలంగాణ ఆకాంక్ష కొరకు ఎన్నో సంఘాలు కృషి చేశాయని అందులో ముందు భాగములో తెలంగాణ జర్నలిస్ట్ ఫోరమ్ ఉండదనితెలిపారు. ప్రత్యేక తెలంగాణ కొరకు కెసిఆర్ టిఆర్ఎస్ పార్టీని స్థాపించి ఎన్నో ఆటు పోట్లను ఎదుర్కొన్నారని, తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రజలను చైతన్యపరచుటకు జర్నలిస్ట్ ఫోరం కీలక పాత్ర పోషించిందనీ అన్నారు. 25 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై తెలంగాణ జర్నలిస్ట్ ఫోరం ముందుండాలని తెలిపారు. పక్క రాష్ట్రాల నుండి జరుగుతున్న దోపిడీ సైతం ప్రజలకు తెలియజేయుటకు టీ.జి.ఎఫ్ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, మరిపెద్ది శ్రీనివాస్, జర్నలిస్ట్ నాయకులు వజ్జే వీరయ్య, చల్లా శేఖర్, శ్యాంసుందర్, సురేష్, ఫణీంద్ర, సైది రెడ్డి,రామాచారి, నాగేందర్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# 15 లక్షల అతిథి గృహాన్ని ఆలయానికి అప్పచెప్పిన బద్రీనాథ్ యాదవ్

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవస్థానం నందు చిర్ర బోయిన బద్రీనాథ్ యాదవ్ తండ్రి కొమురయ్య యాదవ్ వేస్ట్ మారేడుపల్లి సికింద్రాబాద్ వాస్తవ్యులు వారు నిర్మించిన పదిహేను లక్షల వ్యయం తో నిర్మించిన నూతన అతిథి గృహాన్ని ఈరోజు దేవస్థాన కార్యనిర్వాహణాధికారి అన్నపూర్ణ కు అప్పగించడం అయినది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బుద్ధి శ్రీనివాస్ యాదవ్, పర్యవేక్షకులు సురేందర్ రెడ్డి, శ్రీరాములు, ఆలయ ప్రధాన అర్చకులు మల్లికార్జున, మరియు అర్చకులు మనోహర్, రవి, సూర్య కుమార్, రేవన, సిద్దేశ్వర బసవేశ్వర్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ శంకర్, మధుకర్,వెంకటాచారి ఉన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# మే 31న ఓటీటీలోకి కోలీవుడ్ స్టార్ హీరో సినిమా.. స్ట్రీమింగ్

ఎప్పటికప్పుడు వైవిధ్యమైన సినిమాలతో కోలీవుడ్ స్టార్ హీరో సూర్య ప్రేక్షకులను అలరిస్తూ ఉంటాడు. మూస ధోరణిలో కాకుండా ప్రయోగాలకు ప్రాధాన్యమిచ్చే సూర్య.. రెట్రో సినిమాతో అభిమానులను పలకరించాడు. చాలా రోజుల తర్వాత పూజా హెగ్డే ఈ సినిమాతో మళ్లీ వెండి తెరపై కనిపించింది. కార్తీక్ సుబ్బరాజు తెరకెక్కించిన ఈ మూవీని మే 1న తెలుగులో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ రిలీజ్ చేసింది. అయితే ఆడియన్స్‌ను పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. సూర్య, పూజల యాక్టింగ్ బాగున్నా.. కథ, కథనాలు నిరాశ పర్చాయి. అయితే తమిళ్ తో మాత్రం రెట్రో బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. రూ. 70 కోట్లలోపు బడ్జెట్‌తో రూపొందిన ఈ సినిమా ఏకంగా రూ. 200 కోట్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. అయితే థియేటర్లలో అంతంతమాత్రమే నడిచిన ఈ యాక్షన్ థ్రిల్లర్ ఇప్పుడు ఓటీటీలోకి వస్తున్నది. రెట్రో డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను దక్కించుకున్న ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్?ఫ్లిక్స్.. ఈ నెల 31న స్రీమింగ్ చేయనుంది.

# సంగీత ప్రయాణంలో కుబేర

సినీ అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమాల్లో ధనుష్, నాగార్జునల 'కుబేర' సినిమా ఒకటి. టాలీవుడ్ క్రియేటివ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా జూన్ 20న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాకు సంబంధించిన ప్రమోషన్స్‌ని కూడా మేకర్స్ వేగవంతం చేశారు. రీసెంట్‌గా ఈ సినిమాకు చెందిన సెకండ్ గ్లింప్స్‌ని విడుదల చేశారు. 'ట్రాన్స్ ఆఫ్ కుబేర' పేరుతో ఉన్న ఈ వీడియో ప్రేక్షకుల్ని కుబేర ప్రపంచంలోకి తీసుకెళ్తుందని, సినిమాలోని కీలక పాత్రలనూ, అవి క్రియేట్ చేయబోయే తుఫాన్‌లనూ ఈ గ్లింప్స్ ప్రజెంట్ చేస్తుందని మేకర్స్ తెలిపారు.దేవిశ్రీప్రసాద్ మ్యూజిక్ ఈ గ్లింప్స్‌లో హైలైట్‌గా నిలిచింది. 'నాది నాది నాది నాదే ఈ లోకం..' అనే కోరస్ శ్రోతల్ని ఆకట్టుకునేలా ఉంది. నందకిశోర్ రచించిన ఈ పాటను ధనుష్, హేమచంద్ర వేదాల కలిసి ఆలపించారు. నాగార్జున ఇందులో ఉద్వేగపూరితమైన నటనతో ఆకట్టుకుంటారని, విలువలతో నడుచుకునే వ్యక్తిగా కనిపించినా, ఆయన పాత్రలో అంతులేని ఎన్నో ప్రశ్నలుంటాయని మేకర్స్ చెబుతున్నారు. ఇక ధనుష్ ఇంటెన్స్ పెర్‌ఫార్మెన్స్ సినిమాకే హైలైట్‌గా నిలుస్తుందని వారు తెలిపారు. రష్మిక మందన్న, జిమ్ సర్భ్ కీలక పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రాన్ని సునీల్ నారంగ్, పుస్కూర్ మోహన్‌రావు కలిసి నిర్మిస్తున్న విషయం తెలిసిందే.







# కల నెరవేరడం ఖాయమేనా?

సినిమా పరిశ్రమ అంటేనే ఓ పరమపద సోపానపటం. ఎప్పుడు ఎవరు నిచ్చెనలు ఎక్కేస్తారో.. ఎవరు కాలసర్పాలతో కరవబడతారో చెప్పలేం. ప్రస్తుతం హీరోయిన్ కయదు లోహర్ నిచ్చెనలమీద నిచ్చెనలు ఎక్కేస్తున్నది. ఈ అందాలభామ తొలిసినిమాకు తీసుకున్న పారితోషికం 20 లక్షలని టాక్. 'డ్రాగన్' పుణ్యమా అని ఏకంగా ఇప్పుడు రెండు కోట్లు డిమాండ్ చేస్తున్నదని కోలీవుడ్ టాక్. ఒక్క సినిమాతో ఫేట్ మారిపోవడమంటే ఇదే.ప్రసుతం తెలుగులో విశ్వక్‌సేన్ 'ఫంకీ' సినిమాలో కథానాయికగా నటిస్తున్న కయదు.. తమిళంలో 'శింబు'తో ఓ సినిమా చేయబోతున్నది. మరో నాలుగైదు ప్రాజెక్టులు కూడా లైన్‌లో ఉన్నాయట. సోషల్ మీడియాలో కూడా ఈ అమ్మడి ఫాలోవర్స్ సంఖ్య గణనీయంగా పెరిగిపోయింది. ఇటీవల ఓ చిట్ చాట్‌లో ఈ అందాలభామ మాట్లాడుతూ 'హీరోయిన్ కావడం మాత్రమే కాదు, నటిగా చాలా సాధించాలి. ఎన్నో ఆశలతో ఈ రంగంలోకి వచ్చాను. డబ్బు ముఖ్యం కాదు. పదికాలాల పాటు నటిగా నా గురించి చెప్పుకోవాలి.' అంటూ చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఉన్న స్పీడ్ చూస్తుంటే.. కయదు కల నిజమయ్యేలానే ఉంది.



# ఆ నలుగురిలో నేను లేను

'పవన్‌కల్యాణ్ కోపంలో అర్థం ఉంది. ఆయన మాట్లాడిన ప్రతి విషయంలోనూ న్యాయం ఉంది. నేను పూర్తిగా ఆయనకు ఏకీభవిస్తున్నా. పవన్ ఏపీ డిప్యూటీ సీఎం అయ్యాక మేం వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశాం. కానీ సినిమారంగంలో ప్రముఖులమని చెప్పుకునే చాలామంది.. పవన్ మాకు తెలుసు అనుకున్నారే గానీ.. ఆయన్ను కలవాలనే ఆలోచన మాత్రం ఎవరూ చేయలేదు. ఇది పూర్తిగా తప్పు. 'జూన్ 1 నుంచి థియేటర్లు బంద్ చేద్దాం అనుకుంటున్నాం.. మీటింగులకి రండి..' అని నన్ను కూడా పిలిచారు. ఈ విషయంపై మూడుసార్లు ఛాంబర్‌లో మీటింగులు జరిగాయి.

# ఆ స్మెల్ నాకెంతో ఇష్టం

ప్రస్తుతం ఇండియాలోని టాప్ హీరోయిన్లలో రష్మిక మందన్నా మొదటి వరుసలో ఉంటారు. ప్రస్తుతం రూపొందుతోన్న ప్రస్టేజియస్ సినిమాల్లో ఎక్కువ శాతం కథానాయిక రష్మికే. బాలీవుడ్‌లో సైతం ఈ అందాలభామ వైభవం ఓ రేంజ్‌లో వెలిగిపోతున్నది. ఎంత బిజీగా ఉన్నా సోషల్‌మీడియా ద్వారా అభిమానులకు చేరుగానే ఉంటూ ఉంటుంది రష్మిక. రీసెంట్‌గా సోషల్ మీడియాలో వర్షాలపై ఆసక్తికరంగా ఓ పోస్ట్ పెట్టింది తను. 'వర్షాకాలం వచ్చేసింది. నిజానికి నాకు వర్షాకాలం అంటే ఇష్టం ఉండదు. ఎందుకంటే వర్షాల వల్ల పనులు మందగిస్తాయి. వర్క్ స్పీడ్‌గా జరగదు. అయితే.. వర్షం వచ్చే ముందు వచ్చే మట్టి వాసన అంటే మాత్రం నాకెంతో ఇష్టం. ఆ స్మెల్ వస్తే.. గుండెల నిండా పీల్చేసుకుంటా.' అంటూ పోస్ట్ చేసింది రష్మిక.





# రూ.10.75 కోట్లకు 18 బాల్స్

అక్షర్ పటేల్ సారథ్యంలోని ఢిల్లీ క్యాపిటల్స్ 18వ సీజన్‌ను అద్భుతంగా ప్రారంభించినా, లీగ్ సెకండాఫ్ లో పేలవ ప్రదర్శనతో ప్లే ఆఫ్ చేరలేకపోయింది. తొలి 4 మ్యాచ్‌లు వరుసగా గెలవడంతో ప్లేఆఫ్స్‌కు చేరుకునే మొదటి జట్టు ఢిల్లీ అవుతుందని అంతా అనుకున్నారు. కానీ ఆ తర్వాత సీన్ రివర్ అయింది. ఐపీఎల్ వాయిదా పడిన తర్వాత మిచెల్ స్టార్క్ స్వదేశానికి వెళ్ళడం ఢిల్లీకి బిగ్ షాక్. ఢిల్లీ తన చివరి మ్యాచ్‌ను శనివారం పంజాబ్ కింగ్స్‌పై 6 వికెట్ల తేడాతో గెలిచింది. కానీ అప్పటికే ఆ జట్టు ప్లే ఆఫ్ రేస్ నుంచి నిష్క్రమించింది. ఐపీఎల్ 2025 కోసం ఢిల్లీ క్యాపిటల్స్ భారత ఫాస్ట్ బౌలర్ టీ నటరాజన్‌ను ఏకంగా 10 కోట్ల 75 లక్షలకు కొనుగోలు చేసింది. ఇంత పెద్ద మొత్తం ఖర్చు చేయడానికి కారణం నటరాజన్ వారికి డెత్ ఓవర్లతో కీలకంగా మారి, ప్రత్యర్థుల భరతం పడతామని భావించారు. ఒక బౌలర్ టీ20లో మ్యాక్సిమం 4 ఓవర్లు వేయగలడు, కానీ ఢిల్లీ ఇంత పెద్ద పెద్ద మొత్తం వెచ్చించి తీసుకున్న బౌలర్ మొత్తం



సీజన్‌లో 4 ఓవర్లు కూడా బౌలింగ్ చేయలేదు. ఢిల్లీ క్యాపిటల్స్ టీ20 ఫార్మాట్‌కు సరిపోయే డెత్ ఓవర్ స్పెషలిస్టు నటరాజన్‌తో పాటు మిచెల్ స్టార్క్‌ను కూడా కొనుగోలు చేసింది. ఇద్దరు జట్టుకు ప్రధాన ఫాస్ట్ బౌలర్లు, జట్టు బౌలింగ్ భారాన్ని మోస్తారని అభిమానులు భావించారు. స్టార్క్ అద్భుతంగా బౌలింగ్ చేశాడు, కానీ ఐపీఎల్ తాత్కాలిక వాయిదాతో అతను స్వదేశానికి వెళ్లి, తిరిగి రాలేదు. నటరాజన్ విషయానికొస్తే, మొత్తం సీజన్‌లో నట్టూ కేవలం 3 ఓవర్లు మాత్రమే వేశాడు. అతను కేవలం 2 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు, ఒకే ఒక మ్యాచ్‌లో 3 ఓవర్లు బౌలింగ్ వేశాడు.మే 18న జరిగిన గుజరాత్ టైటాన్స్ మ్యాచ్‌లో 3 ఓవర్ల స్పెల్ వేశాడు. 16 కంటే ఎక్కువ ఎకానమీతో ఏకంగా 49 పరుగులు ఇచ్చాడు. కాస్ట్లీ బౌలర్ అనుకుంటే.. జట్టు భారీ మూల్యం చెల్లించుకునేలా బౌలింగ్ చేశాడు. ఢిల్లీ క్యాపిటల్స్ ఈ మ్యాచ్‌ను 10 వికెట్ల తేడాతో ఘోరంగా ఓడిపోయింది. జీటీ ఓపెనర్లు సాయి సుదర్శన్ 108 పరుగులు, శుభ్‌మన్ గిల్ 93 పరుగులు చేశారు.ఢిల్లీ క్యాపిటల్స్ 14 మ్యాచ్‌లలో 7 మ్యాచ్‌లు గెలిచి, మరో 6 మ్యాచ్‌లు ఓడిపోయింది, ఒక మ్యాచ్ ఫలితం రాలేదు. 15 పాయింట్లతో ఢిల్లీ పాయింట్ల పట్టికలో ఐదవ స్థానంలో ముగించింది. శనివారం జరిగిన లీగ్ చివరి మ్యాచ్‌లో ఢిల్లీ బ్యాటర్ సమీర్ రిజ్వి మ్యాచ్ మంచి ఇన్నింగ్స్ ఆడాడు. అతను 25 బంతుల్లో 58 పరుగులు చేశాడు. 207 పరుగుల లక్ష్యాన్ని ఢిల్లీ 19.3 ఓవర్లలో 6 వికెట్ల తేడాతో ఛేదించింది. సీజన్‌ను విజయంతో ముగించింది.గుజరాత్ టైటాన్స్, పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు. తొలి రెండు స్థానాల కోసం నెంబర్ గేమ్ కొనసాగుతోంది. ఎందుకంటే తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు క్వాలిఫయర్ 1 మ్యాచ్ ఓడినా, క్వాలిఫయర్ 2లో నెగ్గి ఐపీఎల్ ఫైనల్ చేరుకునే అవకాశం ఉంటుంది.




# కోహ్లీ, రోహిత్ ల అరుదైన లిస్టులో అభిషేక్ శర్మ

సన్‌రైజర్స్ హైదరాబాద్ యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ఐపీఎల్ 2025 సీజన్‌లో మరో గౌరవనీయమైన మైలురాయిని చేరుకున్నారు. మే 25న అరుణ్ జైట్లీ స్టేడియంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన ఉత్కంఠభరిత మ్యాచ్‌లో ఆయన ఐపీఎల్‌లో తన 100వ సిక్సర్‌ను బాది, లీగ్ చరిత్రలో ఈ ఘనతను సాధించిన అరుదైన ఆటగాళ్ల జాబితాలో చేరిపోయాడు. మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న %హా=న% జట్టు, ట్రావిస్ హెడ్ తో కలిసి అభిషేక్ శర్మ 92 పరుగుల అద్భుతమైన తొలి వికెట్ భాగస్వామ్యాన్ని నెలకొల్పడంతో, జట్టు మంచి ఆరంభాన్ని పొందింది. అభిషేక్ 16 బంతుల్లో 32 పరుగులు చేయగా, ఇందులో నాలుగు ఫోర్లు, రెండు సిక్సర్లు ఉన్నాయి. ఈ సిక్సర్లలు రెండు సునీల్ నరైన్ బౌలింగ్‌పై వచ్చింది, ఇవి అతనికి వ్యక్తిగతంగా 100వ సిక్సర్లగా నిలిచాయి.75వ ఐపీఎల్ ఇన్నింగ్స్‌లోనే ఈ మైలురాయిని అధిగమించిన అభిషేక్, ఇప్పుడు ఐపీఎల్ చరిత్రలో 100 సిక్సర్లు బాదిన ఆటగాళ్లలో 41వ ఆటగాడిగా నిలిచాడు. ఈ జాబితాలో ఇప్పటికే విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ లాంటి దిగ్గజులు ఉన్నారు. అంతేకాకుండా, అభిషేక్ ఆ జాబితాలో చోటు సంపాదించడం యువ ఆటగాళ్లకు








స్ఫూర్తిదాయకం. ఐపీఎల్ చరిత్రలో ఇప్పటివరకు అత్యధిక సిక్సర్లు బాదిన ఆటగాడు క్రిస్ గేల్ కాగా, అతని పేరిట మొత్తం 357 సిక్సర్లు ఉన్నాయి. రోహిత్ శర్మ 297 సిక్సర్లతో రెండో స్థానంలో ఉన్నారు, త్వరలోనే 300 సిక్సర్ల మైలురాయిని అధిగమించే అవకాశం ఉంది.ఇలాంటి ఘనతలు అభిషేక్ శర్మ క్రికెట్‌లో చేస్తున్న అభివృద్ధిని సూచిస్తాయి. వయసులో చిన్నవాడైనప్పటికీ, అతని ఆటతీరులో కనిపిస్తున్న ఆత్మవిశ్వాసం, దూకుడు అభిమానులను ఆకట్టుకుంటున్నాయి.

సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున ఓపెనర్‌గా నిలదొక్కుకున్న అభిషేక్, వరుసగా చక్కటి ప్రదర్శనలతో జట్టును విజయపథంలో నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాడు. మైదానంలో అతని బ్యాటింగ్ దూకుడు మాత్రమే కాదు, సాధించిన రికార్డులు కూడా తను భారత క్రికెట్ భవిష్యత్తు కోసం ఎంత ఖచ్చితమైన ఆటగాడో నిరూపిస్తున్నాయి.ఐపీఎల్ 2025 సీజన్‌ను హై తో ముగించిన సన్‌రైజర్స్ హైదరాబాద్, ఆదివారం ఢిల్లీలో అద్భుత విజయాన్ని సొంతం చేసుకుంది. ఫిరోజ్ షా కోట్లా మైదానంలో కోల్‌కతా నైట్ రైడర్స్‌తో జరిగిన ఈ ఉత్కంఠభరిత మ్యాచ్‌లో, హెన్రిచ్ క్లాసెన్ విజృంభించడంతో 110 పరుగుల భారీ తేడాతో గెలిచింది. క్లాసెన్ కేవలం 37 బంతుల్లోనే సెంచరీ సాధించి, తన సునాయాసమైన శైలిలో 105 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. అతనికి తోడుగా ఓపెనర్ ట్రావిస్ హెడ్ కూడా అద్భుతంగా ఆడి 40 బంతుల్లో 76 పరుగులు చేసి 'ఆరెంజ్ ఆర్మీ'కి శక్తివంతమైన ఆరంభాన్ని ఇచ్చాడు.ఈ జోడి ప్రదర్శనతో 20 ఓవర్లలో కేవలం 3 వికెట్లు కోల్పోయి 278 పరుగుల భారీ స్కోరు చేయగలిగింది. ఇది మొదటి మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌పై చేసిన 286 పరుగుల తర్వాత రెండో అత్యధిక స్కోరుగా నిలిచింది. హెన్రిచ్ క్లాసెన్ విధ్వంసం, ట్రావిస్ హెడ్ స్థిరత గెలుపుకు మూలస్థంభాలుగా నిలిచాయి.





www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
మంగళవారం, 27 మే 2025 పేజీలు : 8

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు



వార్త 8లో

# భూముల సర్వేలో సర్వేయర్ల పాత్ర కీలకం

## కలెక్టర్ ఇలా త్రిపాఠి

వార్త 2లో

భూముల సర్వేలో సర్వేయర్ల పాత్ర ముఖ్యమైనదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.సోమవారం ఉదయాదిత్య భవన్ లో నిర్వహించిన లైసెన్స్ సర్వేయర్ల ధ్రువ పత్రాల పరిశీలన ,సామగ్రి పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ నెల 26 నుండి సుమారు 50 పనిదినాలు లైసెన్స్ సర్వేయర్లకు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.





## అర్హులైన వారికి మాత్రమే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

వార్త 8లో



## మానవత్వం చాటుకున్న స్నేహితులు

వార్త 8లో

## ఖమ్మంలో ఏసీబీ వలలో చిక్కిన సబ్ రిజిస్టార్ అరుణ

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం రూరల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లో డాకుమెంట్స్ రైటర్ పుచ్చాకాయల వెంకటేశ్వర రావు ద్వారా తలంపాడు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి గిఫ్ట్ డీడ్ రిజిస్ట్రేషన్ కు రూ 30 వేలు లంచం స్వీకరిస్తూ ఏసీబీ కి పట్టు బడ్డ సబ్ రిజిస్టార్ అరుణ.ఏసీబీ డిఎస్పీ వై రమేష్ ఆధ్వర్యంలో ఏసీబీ దాడి నిర్వహించారు. మొత్తం రూ 50 వేలు డిమాండ్ చేయగా ఎట్టకేలకు 30 వేలకి అంగీకారం కుదుర్చుకొని 30 వేలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వల పన్ని పట్టుకొన్నారు.



## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా అమిత్ నారాయణ



వార్త 2లో



## మహాసభలంటూ ప్రజలను తప్పుదోవ పట్టించడం సిగ్గుచేటు

వార్త 8లో

# భూముల సర్వేలో సర్వేయర్ల పాత్ర కీలకం





## కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

భూముల సర్వేలో సర్వేయర్ల పాత్ర ముఖ్యమైనదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.సోమవారం ఉదయాదిత్య భవన్ లో నిర్వహించిన లైసెన్స్ సర్వేయర్ల ధ్రువపత్రాల పరిశీలన ,సామగ్రి పంపిణీ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ నెల 26 నుండి సుమారు 50 పనిదినాలు లైసెన్స్ సర్వేయర్లకు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. వివిధ సందర్భాలలో నిర్వహించే సర్వే సమయంలో సర్వేయర్ల పాత్ర మరువలేనిదని అన్నారు. భూములకు సంబంధించి సర్వేయర్లు వివిధ రకాల సర్వే నిర్వహించాల్సి ఉంటుందని, ప్రభుత్వ భూముల సర్వే, అసైన్డ్ భూముల సర్వే, ప్రాజెక్టుల సందర్భంగా భూసేకరణకు సంబంధించి నిర్వహించే సర్వే ,ఎఫ్ లైన్ సర్వే వంటి సర్వేల సమయంలో సర్వేయర్లు ముఖ్యపాత్ర పోషించాల్సి ఉంటుందని అన్నారు. ప్రత్యేకించి రెవెన్యూకు సంబంధించి గ్రామాలు, మండలాల అంతర్గత సరిహద్దుల నిర్ణయం లో, అలాగే అంతర్గత సరిహద్దుల వివాదాల పరిష్కారానికి నిర్వహించే సర్వే విషయంలో సర్వేయర్లది కీలక పాత్ర అని అన్నారు. అందువలన సర్వేయర్లు శిక్షణకు హాజరై జాగ్రత్తగా అన్ని అంశాలను క్షుణ్ణంగా విని అర్థం చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ 150 మంది లైసెన్స్ సర్వేయర్ల కు సర్వే సామాగ్రిని పంపిణీ చేశారు. కాగా జిల్లాలో లైసెన్స్ సర్వేయర్ల కై మీ- సేవ ద్వారా 819 మంది దరఖాస్తు చేసుకోగా, మొదటి విడతన సోమవారం 409 మంది ధ్రువపత్రాలు పరిశీలించడం జరిగింది. 2 వ విడత ఆగస్టులో మరో 410 మందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. లైసెన్స్ సర్వేయర్లకు మహాత్మా గాంధీ యూనివర్సిటీలో శిక్షణ ఇవ్వనున్నారు.ఈ కార్యక్రమానికి సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఇంచార్జ్ ఏడి సుజాత, డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్స్ రమణయ్య, సూపరింటిండెంట్ రాధాకృష్ణ, తదితరులు హాజరయ్యారు.

# పటాన్ చేరు డీఎస్పీ ప్రభాకర్ కొత్తగా బాధ్యతలు స్వీకరణ




**సంగారెడ్డి జిల్లా అక్షిత ప్రతినిధి..**

26 మే 2025 రోజు న పటాన్ చేరు నూతన డీఎస్పీగా బాధ్యతలు చేపట్టిన డీఎస్పీ ప్రభాకర్, బాధ్యతలు స్వీకరించిన ప్రభాకర్ గారిని బిజెపి జిల్లా కార్యదర్శి టెలికం బోర్డు మెంబర్ బైండ్ల కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు ఆయనతోపాటు ప్రముఖ న్యాయవాది బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంగడి బాలరాజు, బిజెపి జిల్లా మహిళా మోర్చా సభ్యులు, దిశా కమిటీ మెంబర్ కే.సుజాత పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల అదనపు కలెక్టర్‌గా అమిత్ నారాయణ

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ సబ్ కలెక్టర్, ఐఏఎస్ అధికారి నారాయణ అమిత్ కు స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ గా బాధ్యతలను అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ ఉత్తర్వుల మేరకు సోమవారం అయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ గా బాధ్యతలను స్వీకరించారు.కాగా సెలవు నుండి తిరిగి వచ్చిన రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ సోమవారం రెవిన్యూ అదనపు కలెక్టర్ గా విధులలో చేరారు. ఇప్పటివరకు రెవెన్యూ అదనపు కలెక్టర్ గా ఇన్చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్న మిర్యాలగూడ సబ్ కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గా ఇన్చార్జి బాధ్యతలు నిర్వహిస్తున్న గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్ లు ఇంచార్జి బాధ్యతల నుండి వైదొలగారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఈ నెల 28న ఖమ్మం లో జాబ్ మేళా నిర్వహణ

## -జిల్లా ఉపాధి అధికారి మాధవి

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాలు కల్పించుటకు ఈనెల 28న బుధవారం ఉదయం 10.00 గంటలకు మోడల్ కెరీర్ సెంటర్ (ప్రభుత్వ ఐటిఐ, టేకులపల్లి) ఖమ్మం నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఎన్ మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లో సెంటర్ మేనేజర్/ఈఆర్ఓ/ఎల్పిఓ సంబంధిత 20 ఖాళీల ఉద్యోగాలకు 18 నుండి 35 సంవత్సరాల వయస్సు ఎస్ఎస్సి ఇంటర్ డిగ్రీ అర్హత గల పురుష అభ్యర్థులు శ్రీరామ్ చిట్స్ అండ్ లైఫ్ ఇన్సూరెన్స్ లో బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్ సంబంధిత 50 ఖాళీల ఉద్యోగాలకు 20 నుండి 35 సంవత్సరాల వయస్సు డిగ్రీ అర్హత గల పురుష అభ్యర్థులు అర్హులని ఇట్టి ఉద్యోగ ఖాళీలు ఖమ్మం నందు ఉన్నాయని ఎంపికైన వారికి వేతనం 15 వేల నుండి 20 వేల వరకు ఉంటుందని తెలిపారు.మొత్తం 70 ఉద్యోగ ఖాళీల భర్తీకి గాను జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తమ విద్యార్హతల సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలతో జాబ్ మేళాకు హాజరు కావాలని జిల్లా ఉపాధి కల్పన అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# తెలంగాణ అవతరణ దినోత్సవంకి ఏర్పాట్లు చేయాలి

### మండల ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించాలి.

### వనమహోత్సవంకి శాఖల వారీగా ప్రణాళికలు సిద్ధం చేయాలి.

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించేందుకు శాఖల వారీగా ఏర్పాట్లు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తుకు ఖచ్చిత మైన సమాధానం తెలపాలని ఆదేశించారు.రాజీవ్ యువ వికాసం సూచనలు అనుసరించి జిల్లా స్థాయి కమిటీ సమావేశాలని అధికారులు నిర్వహించాలని సూచించారు.మండలాలకి కేటాయించిన ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయి లో పరిశీలించి రోజు వారీగా, వారం వారీగా, పక్షం రోజుల వారీగా నివేదికలు సిద్ధం చేయాలని అధికారులకి కలెక్టర్ ఆదేశించారు.వర్ష కాలం వస్తున్నందున స్వచ్ఛదనం -పచ్చదనం లో భాగంగా పంచాయతీ అధికారులు అలాగే గ్రామీణ అభివృద్ధి అధికారులు సమన్వయం చేసుకుంటూ వనమహోత్సవంలో మొక్కలు నాటెందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలనిసూచించారు.ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్య లకి సంబంధించి 41 ధరఖాస్తులు జిల్లా సంక్షేమ అధికారికి5ధరఖాస్తులు, మున్సిపల్ కమిషనర్ కుమిషనర్లకి5దరఖాస్తులు,ఎంపిడిఓ లకి 4 మిగిలిన 24 అర్జీలు వివిధ శాఖలకి సంబంధించి వచ్చాయని మొత్తం 79 ధరఖాస్తులు వచ్చాయని ఆర్జిలనుసంబంధితఅధికారులకి పరిష్కరించుట కొరకు పంపటం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఓ వివి అప్పారావు,డి డబ్ల్యూ ఓ నరసింహారావు,సిపిఓ కిషన్, డి ఈ ఓ ఆశోక్,సంక్షేమ అధికారులుశంకర్,దయానంద రాణి,శ్రీనివాస్ నాయక్, జగదీశ్వర్ రెడ్డి, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సుపారీటిడెంట్లు శ్రీనివా సరాజు, శ్రీలత రెడ్డి, వినోద్,కుమార్,అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించాలి..

### మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ కు వినతిపత్రం అందజేత మాజీ ఎమ్మెల్యే..

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యాలయం లో కలెక్టర్ గౌతమ్ పోట్రు. ని.కలిసిన.కుత్బుల్లాపూర్.నియోజకవర్గం పరిధిలోని బహదూర్ పల్లి డబల్ బెడ్ రూమ్ లబ్దిదారుల సమస్యల పై కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందజేసి లబ్దిదారుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.అనంతరం శ్రీశైలం గౌడ్ తో పాటు వచ్చిన బహదూర్ పల్లి డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో మాట్లాడుతూ పేద ప్రజలపై ఆగహిత్యాన్ని చాలాయిస్తే సహించబోనని. మీరు అధైర్యపడవద్దు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా.కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.బహదూర్ పల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనిలో గత సంవత్సరం ఏప్రిల్ 2024 నుండి లబ్ధిదారుల నుండి ప్రతి నెల మేంటెనెన్సు పేరిట ఒక్కొక్క ప్లాటు నుండి 1000/- రూపాయలు అలాగే సభ్యత్వం కొరకు 1100/- రూపాయలు వసులు చేయడాన్ని ఖండించారు.16/05/2025 తారీకు నా బహదూర్ పల్లి డబల్ బెడ్ రూమ్ లను సందర్శించి అక్కడ జరుగుతున్న అవకతవకలను తెలుసుకోని సమస్యలపై అరతీశానన్నారు.లబ్ధిదారుల ఆరోపణ మేరకు బహదూర్ పల్లి డబుల్ బెడ్ రూమ్ లో నెలకొన్న సమస్యలపై మరియు నూతన సొసైటీ ఏర్పాటు కొరకు మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టర్ కి వినతిపత్రం అందజేశారు . 780 లబ్ధిదారుల కుటుంబల నుండి మైంటెనెన్స్ 1000/-, సభ్యత్వానికి 1100/-, షేటర్స్ కిరాయి, అడ్వాన్స్, కరెంట్ బిల్ పేరిట జరిగిన అవకతవకల పై విచారణ జరుపాలని కలెక్టర్ తో కోరారు.ఈ కార్యక్రమంలో బహదూర్ పల్లి డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారులు,మహిళ సంఘాలు తదితరులు పాల్గొన్నారు.



# స్నేహితుని కుటుంబాన్ని ఆర్థిక సాయం అందించిన జెర్కోనీ రాజు



**ఇబ్రహీంపట్నం, అక్షిత ప్రతినిధి**

:మంకాల రాజు (మంగళ్ రాజు) అకాల మరణం తనని ఎంతో కలిచివేసిందని జెర్కొని రాజు అన్నారు. ఆయన వారి కుటుంబానికి, వారి పిల్లలకు చదువులకు నిమిత్తం 50000 వేల రూపాయలు ఆర్థిక సహాయం వారికి అ0దించడం జరిగింది. వారి పై చదువులకు మునుముందు ఎలాంటి సహాయానికి వెనుకాడనని వారికి హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అగంత్ కుమార్, గణేష్,నూకల అశోక్,ప్రవీణ్,శ్రీకాంత్, భాను, జెలేందర్, సాయి, కిశోర్, తదితరులు పాల్గొన్నారు.

# పోచంపల్లి కో-ఆపరేటవ్ అర్బన్ బ్యాంక్ కు బెస్ట్ కో అపరేటివ్ బ్యాంక్ ఇన్ ఇండియా అవార్డు

### బెస్ట్ యూత్ లీడర్ ఆప్ థి ఇయర్

### సి ఈవో సీత శ్రీనివాస్

**భూదాన్ పోచంపల్లి, అక్షిత ప్రతినిధి:**

2024-25 సంవత్సరానికి బి 2 బి ఇన్ఫో మీడియా టెలి కమ్యూనికేషన్ జాయింట్ సెక్రటరీ సుమిత్ జోషి చేతుల మీదుగా అందజేసిన అవార్డుల ప్రదానోత్సవంలో పోచంపల్లి కో-ఆపరేటవ్ అర్బన్ బ్యాంకు బెస్ట్ కో అపరేటివ్ బ్యాంక్ ఇన్ ఇండియా, బెస్ట్ యూత్ లీడర్ ఆప్ థి ఇయర్ రెండు అవార్డులు బ్యాంకు చైర్మన్ తడక రమేష్, సీఈఓ సేత శ్రీనివాస్ అందుకున్నారు. ఈ సందర్భంగా చైర్మన్ తడక రమేష్ మాట్లాడుతూ బ్యాంక్ డిపాజిట్లు 236. 54 కోట్లు, మంజూరీ చేసిన రుణాలు 167.98 కోట్లని, వచ్చే మార్చ్ నాటికి బ్యాంక్ యొక్క శాఖలు 22నకు పేరగనున్నాయని తెలిపారు. అనంతరం పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చెర్మన్ భారత రాజేంద్రప్రసాద్, కర్నాటి బాలసుబ్రహ్మణ్యం, ఏలె హరిశంకర్ ,సూరేపల్లి రమేష్, రాపోలు వేణు ,గుండు కావ్య, కర్నాటి భార్గవి, కొండమడుగు ఎల్లస్వామి, బిట్టు భాస్కర్, మక్తాల నర్సింహ్మా, తదితరులు పాల్గొన్నారు.



# ముంపు నివారణకు పటిష్ట కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలి



## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, అక్షిత బ్యూరో:**

రానున్న వర్షాకాలంలో ముంపు నివారణకు సంబంధిత శాఖల అధికారులు పటిష్ట కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వర్షాకాల సమయంలో సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవించకుండా అధికారులు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలన్నారు. ముంపునకు గురయ్యే లోతట్టు ప్రాంతాలను ముందుగానే గుర్తించి ఆ ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అనువైన ప్రదేశాలను ముందుగానే గుర్తించాలన్నారు. ఆ ప్రదేశాలలో ప్రజలను ఉంచేందుకు తాత్కాలిక షెడ్లు, త్రాగునీరు, టాయిలెట్లు, వంటి సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలన్నారు. వర్షాల కారణంగా కూలిపోయే శిధిలావస్థలో ఉన్న భవనాలు, బ్రిడ్జి లు, కల్వర్టులు, కాజ్ వే లను గుర్తించి, ముందుగానే మరమ్మత్తులు చేయించాలన్నారు. వర్షకాల సమయంలో వాటి కారణంగా ఎటువంటి ప్రమాదాలు వాటిల్లకుండా ముందుగానే తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. నదులు, కాల్వలు, చెరువులు గట్లను పరిశీలించి బలహీనం చోట్ల పటిష్టం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గత వరదల సమయంలో గండ్లు పడిన ప్రదేశాలను పరిశీలించి, అవసరమైన చోట పటిష్టం చేయాలన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో కూలిపోయిన చెట్లను తొలగించేందుకు అవసరమైన పరికరాలను సిద్ధం చేసుకోవాలని, రోడ్లు తెగిపోయే ప్రాంతాలను ఆ శాఖ అధికారులు ముందస్తుగానే గుర్తించాలన్నారు. గ్రామీణ, అర్బన్ ప్రాంతాలలో వర్షపు నీరు కారణంగా రాకపోకలకు ఇబ్బందికరంగా మారే ప్రాంతాలను గుర్తించాలన్నారు. చెరువులు, వాగుల స్థితిని ఎప్పటికప్పుడు శాఖ అధికారులు గుర్తించి చర్యలు చేపట్టాలన్నారు. వాగులు పారే ప్రాంతాలను అధికారులు గుర్తించాలని, వాటిని సంబంధిత మండలాల తహసీల్దారులు పర్యవేక్షించాలన్నారు. వరదల సమయంలో విద్యుత్ స్థంబాల కారణంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు ముందస్తుగానే సంసిద్ధత చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు. అగ్నిమాపక శాఖ అధికారులు విపత్తు నిర్వహణ సంబంధించిన ఉపకారణాలను సిద్ధంగా ఉంచాలని, బోట్స్, లైఫ్ జాకెట్స్, డి వాటరింగ్ పంపు సిద్ధంగా ఉంచాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో వ్యాధులు ప్రబలకుండా ఆయా ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. వర్షాకాలం నేపథ్యంలో కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ను ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాలలో మురుగు నీటి నిలువలు లేకుండా డ్రైనేజ్ వ్యవస్థను పూటిక తీతతో పాటు పారిశ్యుధ్యం నిర్వహణ జరగాలన్నారు. ఈ సమావేశంలో వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి జెడ్పి సీఈవో రామ్ రెడ్డి , జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, డిఆర్డిఓ కౌసల్యాదేవి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి సాంబశివరావు, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు .

# ప్రజావాణి ఫిర్యాదులు తక్షణ పరిష్కారం కోసం అధికారులు కృషి చేయాలి

### జటిల సమస్యలుంటే ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలి అశ్రద్ధ చేయొద్దు



**వరంగల్, అక్షిత బ్యూరో:**

సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఆర్డిఓ పిడి కౌసల్య దేవి ప్రజల నుండి వివిధ సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. ప్రజావాణి లో వివిధ శాఖలకు సంబంధించిన సమస్యల పై 101 దరఖాస్తులు స్వీకరించగా, అందులోరెవెన్యూ సమస్యలపై 44, పిడి హౌసింగ్ 11 దరఖాస్తులు రాగా, మిగతా శాఖలకు ఆసంబంధించిన 46 దరకాస్తులు వచ్చాయని, వచ్చిన దరఖాస్తులు సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, డీసీఓ నీరజ,జిల్లా బి.సి.వెల్ఫేట్ అధికారి పుష్పలత, డిఇఓ జ్ఞానేశ్వర్ తదితర జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఈసెట్-2025 లో మెరిసిన దరిపల్లి ఆణిముత్యాలు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

నిన్న ప్రకటించిన ఈసెట్ -2025 ఫలితాలలో దరిపల్లి కళాశాల విద్యార్థుల సత్తా చాటారు.మైనింగ్ డిపార్ట్మెంట్ నందు మామిడి డెంజిల్ 53 వ ర్యాంకు షేక్ అమీర్ పాష 81 ర్యాంకు మెట్టు ఆకాష్ 118 వ ర్యాంక్ బిగుళ్ల దీక్షిత్ 161 వ ర్యాంకు జన్నే వినయ్ 227 ర్యాంకు ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ డిపార్ట్మెంట్ నందు కొత్తపల్లి శ్యాంబాబు 1576 వ ర్యాంక్ దారెల్లి కావ్య శ్రీ 3490



ర్యాంకు సాధించినారు. ఈ కార్యక్రమంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ కళాశాల నందు జాయిన్ అయినా ప్రతి విద్యార్థినీ విద్యార్థి యొక్క లక్ష్యంగా కాలేజీ పనిచేస్తుందని దరిపల్లి విద్యాసంస్థల అధినేత డాక్టర్ దరిపల్లి కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ పాలిటెక్నిక్ మైనింగ్ స్టాఫ్ కరుణ కుమార్ సార్ ప్రసాద్ సార్ రవిచంద్ర సార్ స్టాఫ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసినారు.

# కుల వర్గ నిర్మూలన పోరాట సిద్ధాంతకర్త తెలంగాణ తొలి గాన కోకిల బెల్లి లలిత వర్ధంతి

### -వీరనారి మనుల ఆశయ సాధన కమిటీ ఆధ్వర్యంలో

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం కిమ్స్ హాస్పిటల్ సమీపంలో వీరనారీమణుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యాలయంలో వీరనారీమణుల సాధన సమితి ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ గాన కోకిల జన సభ నాయకురాలు భువనగిరి జిల్లా లలితక్క 28వ వర్ధంతి సందర్భంగా కుల నిర్మూలన పోరాట సిద్ధాంతకర్త తెలంగాణ మలి దశ ఉద్యమ ఊపిరి పోసిన భోజన నాయకురాలు దళిత బహు జన ఉద్యమ స్ఫూర్తి ప్రదాత సామాజిక తెలంగాణ కోసం పరిమళించిన పోరాట యోధుడు మారోజు వీరన్న వర్ధంతి సభలను నిర్వహించడం జరిగింది. మారోజు వీరన్న బెల్లి లలితక్క చిటపటలకు పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది వారి చేసిన సేవలను విస్మరించుకుంటూ నివాళులు అర్పించడం పాల్గొన్నారు. బహుజన జేఏసీ మహిళా సంఘం పాల్గొన్నారు. అదేవిధంగా బహుజన సంఘం జేఏసీ నాయకులు భద్రు నాయక్ సంజీవరావు నాగేశ్వరరావు రవీందర్ వీరేంద్ర నాయక్ శ్రీనివాస్ నాయక్ రవి వీరనారి మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు ఉపేంద్ర బాయ్ జ్యోతి ప్రవీణ్ ఝాన్సీ సావిత్రి కవిత సుదా శ్రీదేవి సరోజిని సుభద్ర రమణి రోహిణి సంధ్య శిరీష తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం

## ఎంసిపిఐ పొలిట్ బ్యూరో సభ్యులు మద్దిరెడ్డి వెంకటరెడ్డి





**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పట్టణంలోని సాయి కన్వెన్షన్ హాల్ లో ఎంసిపిఐ పొలిటి బ్యూరో సభ్యులు మద్రెడ్డి వెంకట్ రెడ్డి, మొర్తాల చందర్ రావు లు జెండా ఆవిష్కరించారు. అనంతరం అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ నినాదాలు చేశారు. కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ అమరహే భీంరెడ్డి నరసింహారెడ్డి, వరంగల్ జిల్లా ఉద్యమాల్లో వీరమరణం చెందిన అందరికీ జోహార్లు అర్పించారు.కామ్రేడ్ వెంకటరెడ్డి, మోర్థాల చందర్ రావు లు మాట్లాడుతూ విప్లవాలకు పురిటి గడ్డ అయిన వరంగల్ నగరంలో మన పార్టీ ఎంసిపిఐ ప్రథమ మహాసభలలు జరపడం చాలా సంతోషం అన్నారు. ప్రస్తుతం దేశంలో ప్రజలను మత ప్రతిపాదికపైన విభజిస్తూ మతకల్లోలు సృష్టిస్తూ ప్రజల పైన భారాలు మోపుతూ ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్లకు దేశ సంపదను దోచే పెడుతున్న కేంద్రంలోని నరేంద్ర మోడీ అమీత్ శా నేతృత్వంలోనే బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని వివరించి చెప్పారు. నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదల నిరుద్యోగ పెరుగుదల మహిళలకు భద్రత లేకుండా పోవడం ప్రభుత్వం ఆస్తులను కారు చౌకగా అమ్ముకుంటున్న తీరు విద్య వైద్యం సాధారణ ప్రజలకు అందుబాటులో లేని స్థితిని రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నా తీరును ఉదాహరణగా వివరించారు. కామ్రేడ్ సంపత్ బృందం అలపించిన అమరవీరుల పాటలు ప్రత్యేకంగా ఆకర్షించాయి.అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన అమరవీరుల స్తూపంపై ఒక్కొక్కరు పూవులు జల్లు నిత్యం వీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ అమరజీవి కామ్రేడ్ పోగుల ఆగయ్య నామకరణతో ఏర్పాటుచేసిన ప్రతినిధుల సభలోకి హాజరయ్యారు.

### మహాసభల ప్రారంభం

ప్రతినిధులందరూ సమావేశం హాలు లోకి ప్రవేశించిన తరం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ లింగపల్లి శ్రీనివాస్ రెడ్డి ప్రతినిధుల ఆహ్వాన పలికే మహాసభల యొక్క ప్రాధాన్యత విశిష్టతను వివరించి వివిధ కమిటీలలో గల సభ్యుల పేర్లను సభలో ప్రకటించి రచిత నిధుల ఆమోదం తీసుకోవడం అనంతరంఎం సి పి ఐ రాష్ట్ర మహాసభలో కామ్రేడ్ వెంకట్ రెడ్డి ప్రారంభోత్సవం చేస్తూ మధ్య భారత దేశంలో ఆపరేషన్ ఖాగార్ పేరుతో కేంద్రంలోని మోడీ చాలా ప్రభుత్వం అంతర్జాతీయ న్యాయ సూత్రాలను తీసి రాజీని విచ్చలవిడిగా మరణ హోమం సృష్టిస్తున్నది మావోయిస్టుల మృతి భారత పేరుతో కేంద్ర రక్షణ బలగాలను పెద్ద ఎత్తున పడవలలో వ్యవహరించి ఆ పార్టీ అఖిలభారత ప్రధాన కార్యదర్శి వంకాల కేశవరావుతో పాటు అనేకమందిని పాషవీకారంగా హత్య చేయడమే గాక చివరికి వారి శవాలను కూడా కుటుంబ సభ్యులకు అప్పుజెప్పకపోవడం దుర్మార్గమని దుయ్య బడ్డారు. ప్రజలు వీరి యొక్క ప్రవృత్తినే అర్థం చేసుకోవాలని ఈ దుర్మార్గాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని విజ్ఞప్తి చేశారు. ఏప్రిల్ 22వ తేదీన జమ్ము కాశ్మీర్లో పహాల్వాన్ లో అమాయక టూరిస్టులపై జరిగిన హత్యాకాండను ఖండిస్తూ వారికి శ్రద్ధాంజలి సూటించారు. అత్యంత సున్నితమైన ప్రాంతం నిత్యం నీఘా నీడలో ఉండే జమ్మూ కాశ్మీర్లో 26 మంది అమాయకుల ప్రాణాలు గాలిలో కలిసిపోవడం పాలకుల వైఫల్యమని ఎత్తిచూపుతున్నదని అంతేగాక ఈనాటి వరకు బాధ్యులను గుర్తించక పోవటం ఒకవైపు ఉండగా దీనిని ఆసరా చేసుకుని దేశంలో మాత ఉద్దీ కథలను సృష్టించడం అత్యంత దారుణమైన విషయమని కేంద్ర ప్రభుత్వం వైఫల్యాన్ని మరుగుపరచటమే అని అన్నారు.ఈ మహాసభలో కేంద్ర కమిటి సభ్యులు, నార్ల చంద్రశేఖర్, సంగతి సాంబయ్య, బాసకర్ల బాబు, రాష్ట్ర నాయకులు పానుగంటి నరసయ్య మాదం తిరుపతి తాటికొండ రవి జిల్లా నాయకులు భాష్పాక రమేష్ నరసయ్య లతోపాటు వివిధ జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# లైసెన్స్ సర్వేయర్ల శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి...!

**భూ భారతిలో సర్వేయర్ల పాత్ర ఎంతో కీలకం...!!**

**లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ కార్యక్రమం ప్రారంభం...!!!**

**శిక్షణ కోసం (225) మంది దరఖాస్తు...!!!!**

**50 రోజుల పాటు సర్వేయర్ ల శిక్షణ కార్యక్రమం....**

**జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్...!!!!!**

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

పౌరుల భూ సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూ భారతి... భూమి హక్కుల రికార్డు చట్టం... 2025ను అమల్లోకి తీసుకొచ్చినట్లు... జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ పేర్కొన్నారు.సోమవారం, జిల్లాలోని యశ్వంతాపూర్ పరిధిలో గల క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో లైసెన్సు సర్వేయర్ల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరై, శిక్షణ మెటీరియల్ ను సర్వేయర్ లకు అందించి, శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాట్లాడుతూ... లైసెన్సు సర్వేయర్ లుగా శిక్షణ పొందేందుకు



గాను ఐటిఐ, సివిల్ ఇంజనీరింగ్ చేసిన జిల్లాకు చెందిన (225) మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారని, వీరందరికీ అనుభవజ్ఞులైన వారిచే సర్వే శిక్షణను 50 రోజుల పాటు అందిస్తారని, ఈ లైసెన్స్ సర్వేయర్లకు భూమి హద్దులు, రెవెన్యూ చట్టాలు, హక్కులు, తదితర అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇస్తారని తెలిపారు.భూముల లావాదేవీలు జరిగినప్పుడు సర్వే చేసి, హద్దులను నక్షాలో పొందుపరిచిన తర్వాత రిజిస్ట్రేషన్లు జరుగుతాయని, దీంతో తగాదాలకు చోటు ఉండదని వివరించారు.సర్వేయర్ లు శ్రద్ధగా ఈ శిక్షణను సద్వినియోగం చేసుకొని రైతులకు, ప్రజలకు న్యాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన వారికి పరీక్ష పెట్టి, అందులో ఉత్తీర్ణత సాధించిన వారికి ధ్రువీకరణ పత్రం ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో భూములు, సర్వే ఏడీ మన్యంకొండ, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# భవన నిర్మాణ కార్మికులను ముందస్తు అరెస్టు

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

కొమురవెల్లి మండల కేంద్రంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దారిపల్లి చంద్ర ఆధ్వర్యంలో సీఎం ఇంటి ముట్టడి కార్యక్రమం. కార్మికుల సమస్యలపై ఈ ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం వల్ల భవనిర్మాణ కార్మికులందరూ ఈరోజు సీఎం ఇంటి ముట్టడికి రావాలని పిలుపునివ్వడం జరిగింది. దానిలో భాగంగా ముందస్తుగా అరెస్ట్ చేయడం జరిగింది. ఈ అరెస్టులకు మేము భయపడేది లేదు కార్మికుల సమస్యలపై ప్రతినిత్యం పోరాటం చేస్తా అదేవిధంగా ప్రభుత్వం ఇప్పటివరకు కార్మికుల విషయం ఎక్కడ కూడా మాట్లాడడం లేదు.కార్మికులు లేకపోతే కాలేశ్వరం డ్యామ్ కట్టే వాళ్ళుకాదు. ఎవరు యాదాద్రి నిర్మించింది.ఇంటి నిర్మాణం నుండి చనిపోయిన తర్వాత సమాధి వరకు కార్మికులే నిర్మించడం జరుగుతుంది.కావున కార్మికులకు ప్రత్యేక చట్టం తీసుకొచ్చి వారికి 50 సంవత్సరాలకే పించిని 5000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. మరియు కార్మికులు ప్రమాదవశాత్తు చనిపోతే 10 లక్షల రూపాయలు ఇవ్వాలి. మరియు అంగ వైకల్యం చెందిన కార్మికులకు కూడా 10 లక్షలు ఇవ్వాలని కోరడం జరిగింది.మేము లేబర్ కార్డు ద్వారా దాదాపు రెండు లక్షల కోట్ల రూపాయలు ప్రభుత్వానికి చెల్లించడం జరిగింది. కానీ కేంద్ర ప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వం మేము చెల్లించిన డబ్బులు మా లేబరు అవసరాలకు మరియు మా కార్మికులకే ఉపయోగించాలని కోరడం జరుగుతుంది. మరియు లేబర్ ఆఫీసు చుట్టూ ఎన్నిసార్లు తిరిగిన మా కార్మికుల పనులు చేయడం లేదు. నిర్లక్ష్యంగా ఆఫీసర్ సమాధానం చెప్పడం జరుగుతుంది. దీనిపై కూడా ప్రభుత్వం వెంటనే స్పందించి కార్మికులకు ఏ సమస్య ఉన్న వెంటనే ఆ సమస్యను తీర్చాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో మండల భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి పచ్చిమడ్ల స్వామి గౌడ్, మరియు కిష్టంపేట అధ్యక్షులు కనకయ్య, కార్మికులు కనకయ్య, రాములు, పాల్గొనడం జరిగింది.



# చేతనైతే చేయండి, లేదా సెలవు పెట్టే వెళ్లండి

## కొత్త డాక్టర్లను నియమిస్తాం పేద రోగులకు అన్యాయం చేయొద్దు

## వరంగల్ ఎంజీఎం దవాఖాన అకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే,నాయిని రాజేందర్ రెడ్డి,ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాజీ మంత్రి ఎమ్మెల్సీ బసవరాజ్ సారయ్య గత కొంతకాలంగా ఎంజీఎం దవాఖాన పూర్తి అస్తవ్యస్తంగా తయారయ్యిందని వివిధ దూర ప్రాంతాల నుంచి వస్తున్న పేద వైద్యులకు వైద్యులు అందుబాటులో ఉండకుండా ప్రైవేట్ వైద్యం వైపు ముగుచూపడం అక్షిత జాతీయ తెలుగు దినపత్రిక గతంలో అనేకసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళింది పేద ప్రజలు పడుతున్న ఇబ్బందులు గ్రహించి ప్రైవేట్ వైద్య పరీక్షలకు ప్రైవేటు వైద్యానికి ముగ్గు చూపుతున్న వైద్యుల నిజస్వరూపాన్ని తెలుసుకునేందుకు ప్రజాప్రతినిధుల బృందం ఎంజీఎం సందర్శించగా ఏ ఒక్క డాక్టర్ కూడా అందుబాటులో లేకపోవడం అప్పటికప్పుడు ఫోన్ ద్వారా సమాచారం అందించగా వారు అక్కడికి చేరుకోవడం పై ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నో ఏండ్ల చరిత్రగా వరంగల్ నగరంలో వివిధ జిల్లాలతో పాటు రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల నుంచి పేద రోగులు వస్తున్న ఎంజీఎం దావకాన వైద్యుల నిర్లక్ష్యం కారణంగా వారు ప్రభుత్వ వైద్యం చేయకుండా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నగరం చుట్టూ నిర్మించుకొని వివిధ దవాఖానాల్లో ప్రైవేట్ సేవలందిస్తూ ప్రభుత్వ వైద్యాన్ని తూట్లు పొడుస్తున్నారు. ఏ చిన్న వైద్యానికి ప్రభుత్వ దవాఖానాకు వెళ్లిన ప్రైవేట్ దావకానకు రెఫర్ చేస్తూ ప్రైవేట్ వైద్య పరీక్షలకు రిఫర్ చేస్తూ పర్సంటేజీలకు అలవాటు పడ్డారు. కనీసం విధులు నిర్వర్తించే సమయంలో కూడా జూనియర్ డాక్టర్లకు విధులు అప్పగించి పెద్ద వైద్యులు మాత్రం ప్రైవేటు వైపే మొగ్గు చూపిస్తున్నారు. అదేమని అడిగితే ఏదో కుంటి చాకులు చెబుతూ పేద రోగుల పాలిట శాపంగా మారినారు. ఈ విషయమై వరంగల్ పశ్చిమ శాసనసభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ఇతర ప్రజాప్రతినిధులు ఎంజీఎం దావాఖానను ఆకస్మిక తనిఖీ చేయగా దవాఖాన డొల్లదనం బయటపడింది. తీవ్రంగా స్పందించిన ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు మీకు ఉద్యోగం చేయాలనిపిస్తే చేయండి ఇతర కారణాలు ఉంటే సెలవు పెట్టేసి వెళ్లండి కొత్త వారిని నియమించుకుంటామని సూపరింటెండెంట్ కు గట్టిగానే చెప్పారు. అలాగే నగరంలోని సికేఎం హాస్పిటల్ ఆయుర్వేద దవాఖాన కూడా పూర్తి అనారోగ్యంతో పేద ప్రజల పాలిట శాపంగా మారినాయి.దీనిని కూడా స్థానిక ప్రజా ప్రతినిధులు రాష్ట్ర మంత్రివర్యులు ఇన్చార్జి మంత్రి జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వీటిని సందర్శించి ఆకస్మిక తనిఖీలు నిర్వహించి దవాఖాన స్థితిగతులు వైద్య సేవలు పేద రోగుల పాలిట అందుతున్న వైద్యం పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని పేద రోగులు వేడుకుంటున్నారు.







# ఫర్టిలైజర్ షాప్ లో తనిఖీలు నిర్వహించిన కొమురవెల్లి ఎస్ఐ రాజు, ఏ ఓ వెంకట్రావమ్మా

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

కొమురవెల్లి మండల కేంద్రంలోని సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ షాపులలోనకిలీ విత్తనాలు నకిలీ పురుగుల మందులతో రైతులను మోసం చేసే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం.రైతులు ఎరువులు, మందులు, విత్తనాలు, కొనేటప్పుడు తప్పకుండా షాపు నుండి బిల్లు రసీదు తీసుకోవాలి. కుళ్ల విత్తనాలు, విడి విత్తనాలు కొనుగోలు చేయవద్దు. ఈ సందర్భంగా ఇరువురు అధికారులు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం సీడ్స్ అండ్ ఫర్టిలైజర్ షాపులలో తనిఖీల నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, బిల్ బుక్, తదితర



రికార్డ్స్ తనిఖీ చేసి షాప్ లో ఉన్నా సీడ్స్ మరియు ఫర్టిలైజర్ పరిశీలించారు. నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలు, కాలం చెల్లిన పురుగుమందులు, నకిలీ పురుగు మందులు అమ్మే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరియు తరచుగా షాపులను తనిఖీ చేయడం జరుగుతుందనిఅన్నారు. రైతులను మోసం చేయాలని చూసే షాపు యజమానులపై కఠినంగా వ్యవహరిస్తామని. రైతులు కూడా అప్రమత్తంగా ఉండి వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలు కొనుగోలు చేయాలని సూచించారు. మరియు ఏ షాపులో కొన్న తప్పకుండా బిల్ తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో విడి విత్తనాలు,ఎక్కడైనా నకిలీ విత్తనాలు ఉన్నట్లు నకిలీ పురుగు మందులు కాలం చెల్లిన పురుగుమందులు విత్తనాలు ఎవరైనా అమ్ముతున్నట్లు సమాచారం వస్తే వెంటనే డయల్ 100 లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ సమాచారం అందించాలని సూచించారు. లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100 కు సమాచారం అందించాలని సూచించారు.తనిఖీలలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణాభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి':

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు

## ఆసుపత్రి నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన సీఎస్, ఆర్ అండ్ బీ స్పెషల్ సి ఎస్

వరంగల్, అక్షిత బ్యూరో:

ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించేందుకు నిర్మిస్తున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణాభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు అన్నారు. సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు,ఆర్ అండ్ బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తో కలసీ కలెక్టర్లు, ఉన్నతాధికారులతోఆస్పత్రి ప్రాంగణంలోని సమావేశపు హాలులో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ ప్రజల వైద్య అవసరాల కోసం నిర్మిస్తున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను వేగవంతంగా పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని అన్నారు. దేశంలోనే అత్యదిక నిధులతో మెరుగైన వైద్య సేవలు, ఆధునిక సదుపాయాలతో నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి పనులను నిర్దేశిత గడువు నాటికి పూర్తి చేయాలన్నారు.ఉత్తర తెలంగాణకు తలమానికంగా... జిల్లాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయించాలనే సంకల్పం తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని పేర్కొన్నారు. ఆసుపత్రి నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలన్నారు. వరంగల్ లో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఐకానిక్ హాస్పిటల్ అని పేర్కొన్నారు. అనంతరం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్ అండ్ బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆసుపత్రి భవన నిర్మాణానికి సంబంధించి ఇప్పటివరకు పూర్తయిన పనుల గురించి అధికారులు సీఎస్ కు వివరించారు. ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి మ్యాప్ లను పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తి చేసిన పనులను అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు వివరించారు. అంతకుముందుహైదరాబాద్ నుండి వరంగల్ ఎన్ఐటి అతిథి గృహానికి చేరుకున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన రామకృష్ణారావుకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్, హనుమకొండ,జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద,ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు.ఈ సమీక్షలో వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, ప్రావీణ్య, డైరెక్టర్ ఆఫ్ మెడిక ల్ హెల్త్ నరేంద్ర కుమార్, ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్ రెడ్డి, ఎస్ ఈ నాగేంద్ర,ఎల్ అండ్ టి ఏరియా మేనేజర్ సెంకట్ రెడ్డి, కె ఎం సి ప్రిన్సిపాల్ రాంకుమార్ రెడ్డి, ఎం జి ఎం సూపరింటెండెంట్ కిషోర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.








# నాపై వచ్చిన ఆరోపణలు అవాస్తవం

## నా తల్లిదండ్రుల ఆలనా పాలనా నేనే చూస్తున్నా

## ఉన్నత స్థానంలో ఉన్ననాపై కొందరుకుట్రలు పన్నుతున్నారు డాక్టర్ దశరథ

కోదాడ అక్షిత ప్రతినిధి

ఉన్నత స్థానంలో ఉన్న తన పరువు ప్రతిష్టలను భంగం కలిగించేందుకు కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా వ్యవహరిస్తున్నారని కోదాడ ప్రభుత్వ వైద్యశాల సూపరిండెంట్ డాక్టర్ దశరథ అన్నారు.కోదాడ పట్టణంలోని పెరిక హాస్టల్ ఆవరణలో ఆత్మకూర్ ఎస్ మండలం దుబ్బ తండ నుండి కనికరం లేని దశరథ కరుణించు అనే శీర్షికతో ఓ పత్రికలో ప్రచురితమైన వార్తను ఖండిస్తూ కుటుంబ సభ్యులతో కలిసి విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. తన తండ్రి తావుర్య సవతి తల్లి బుజ్జమ్మ లను తాను అన్ని రకాలుగా ఆలనా పాలన చూసుకుంటున్నానని అన్నారు. తన బావ లకావత్ సైదా ఉన్నత స్థానంలో ఉన్న తనపై ఈర్షద్వేషాలతో తల్లిదండ్రులతో ఈ ఆరోపణలు చేయించాడు అన్నారు. నేను దుబ్బ తండాలో ఎవరి



భూములు అమ్ముకోలేదని తన కష్టార్జితంతో సంపాదించిన భూమిని మాత్రమే అమ్ముకున్నానని అన్నారు. కుటుంబ సభ్యుల అభివృద్ధికి ఎంతో తోడ్పాటును అందించానన్నారు. అందరూ తల్లిదండ్రుల మాదిరిగానే తన పిల్లలను చదివించడం మూలంగానే డాక్టర్లు అయ్యారని ఎవరికి అన్యాయం చేసి తాను ఉన్నత స్థాయికి ఎదగలేదన్నారు. ప్రస్తుతం తన తండ్రితో ఆరోపణలు చేయించిన తన పిన్ని బుజ్జమ్మ సొంత తల్లి కాదని అయినా నేను ఏనాడు సవతి తల్లి ఉద్దేశంతో చూడలేదని కన్న తల్లిగానే భావించానని ఆవేదన వ్యక్తం చేశారు. బాల్యంలోనే తల్లిని కోల్పోయిన నేను గిరిజన సంక్షేమ హాస్టల్లో చదువుకొని అనేక కష్టాలు పడి డాక్టర్ కోర్సు పూర్తి చేసి నేడు ఈ ఉన్నత స్థాయికి ఎదిగానని అయినప్పటికీ తల్లిదండ్రులు అంటే గౌరవమే అని ఇప్పటికైనా తన తల్లిదండ్రులు వస్తే వారి సంరక్షణ బాధ్యతగా భావించిచూసుకుంటానన్నారు. సమాజంలో నన్ను ద్రోహిగా చిత్రీకరించే విధంగా ఆరోపణలు చేస్తూ సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటా అన్నారు. వాస్తవాలపై దుబ్బ తండాలో సైతం విచారణకు ఎప్పుడైనా సిద్ధమేనని వెల్లడించారు..



# అర్హులైన వారికి మాత్రమే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలి

## -నేలకొండపల్లి బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

అర్హులైన పేదవారికి మాత్రమే ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో రాజకీయ జోక్యం లేకుండా నిజమైన లబ్ధిదారులకు ఇల్లు ఇవ్వాలని నేలకొండపల్లి బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి మండల తహసిల్దార్ వి వెంకటేశ్వర్లు బిజెపి పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇసుక కంకర సిమెంట్ ఐరన్ సబ్సిడీ పై ప్రభుత్వం అందజేయాలని ఖరీఫ్ వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో రైతులకు వివిధ రకాల విత్తనాలు సబ్సీడీ పై అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల శాఖ అధ్యక్షులు పాగర్తి సుధాకర్ జిల్లా కార్యవర్గ సభ్యుడు మన్నే కృష్ణ రావు మండల ప్రధాన కార్యదర్శులు మల్లెబోయిన గోవింద రావు బాజా రామకృష్ణ మండల నాయకులు కాళంగి వెంకటేశ్వర్లు కందరబోయిన గోపి గుండెపొంగు క్రాంతి పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న స్నేహితులు

## స్నేహితురాలికి 50,000 /- రూపాయలు ఆర్థిక సాయం అందజేత

**అడ్డగూడూరు అక్షిత, ప్రతినిధి :-**

అడగూడూర్ జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ లో 10వ తరగతి చదివిన స్నేహితురాలు గుండాల మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన పెగ్గపురం సీత భర్త పెగ్గపురం శేఖర్ ఇటీవలే అనారోగ్య కారణంతో మరణించారు. విషయం తెలుసుకున్న అడ్డగూడూరులో తనతో చదువుకున్న 2013-14 ఎస్ఎస్సి బ్యాచ్ స్నేహితులు అందరూ కలిసి యాభై వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమం లో బాలెంల అరవింద్, దాసరి అనిల్,మేకల పవన్,సుంకరి శివ కుమార్,డప్పు గోపి, లింగాల ప్రశాంత్, తుప్పత్తి నరేష్, పయ్యావుల సాయి కుమార్, పోలేపాక ఉపేందర్, డప్పు మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంసిపిఐ పేరుతో మహాసభలంటూ ప్రజలను తప్పుదోవ పట్టించడం సిగ్గుచేటు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వీర తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధులు మార్క్సిస్టు మహా నాయకుడు అసెంబ్లీ టైగర్ సమ సమాజం కోసం దోపిడి విముక్తి కావాలని ఎంసిపిఐ, ఎంసిపిఐ(యు) పార్టీలను స్థాపించాడని ఆ పార్టీలను వాడే నైతిక అర్హత కేవలం ఓంకార్ వారసులైన ఎంసిపిఐ(యు) కార్యకర్తలకే ఉన్నదని, కమ్యూనిస్టు ఉద్యమ ద్రోహులు, బహిష్కృతులు ప్రజలను తప్పుదోవ పట్టించే ఉద్దేశంతో ఎం సి పి ఐ పేరుతో మహాసభలు అంటూ తమ స్వార్ధ ప్రయోజనాల కోసం ఓంకార్ ఆశయాలను తప్పు దోవ పట్టిస్తున్నారని అలాంటివారిని ఉపేక్షించే పరిస్థితి లేదని ఎంసిపిఐ(యు) కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంద రవి ఎంసిపిఐ(యు) ఉమ్మడి జిల్లా కార్యదర్శులు ఎన్ రెడ్డి హంసారెడ్డి గుండెబోయిన చంద్రయ్య కంచ వెంకన్న నర్ర ప్రతాప్ కుసుంభ బాబురావు కన్నం వెంకన్న వంగల రాగసుధ గడ్డం నాగార్జున తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్, అక్షిత బ్యూరో:**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జూన్ 2న జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అత్యంత వైభవంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, స్టాల్స్ ఏర్పాటు, ఇందిరమ్మ ఇల్లు , ట్రాన్స్పోర్ట్ , ఆర్ అండ్ బి, ఫారెస్ట్,తదితర శాఖలు శకటాలు తయారు చేయవలసిందిగా సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. వేడుకల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఎఫ్ ఓ అనుజ్ అగర్వాల్ వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రలో ముగ్గురు సైబర్ నేరస్తుల అరెస్టు

## ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఆన్లైన్ లో ట్రేడింగ్ ఇన్వెస్ట్మెంట్ లో డబ్బులు పెడితే ఎక్కువ లాభాలు వస్తాయని నమ్మించి సుమారు 1.62 కోట్ల రూపాయలు మోసం చేసిన కేసులో ముగ్గురు వ్యక్తులను ఖమ్మం సైబర్ క్రైమ్ పోలీసులు ఆంధ్ర లోని విజయవాడలో అరెస్టు చేసినట్లు ఖమ్మం సిపి సునీల్ దత్ తెలిపారు. కేసు వివరాలలోకి వెళితే ఖమ్మం జిల్లాలోని బోనకల్ మండలానికి చెందిన సాఫ్ట్వేర్ ఇంజనీర్ కి ఫోన్ చేసి ఆన్లైన్ లో ట్రేడింగ్ ఇన్వెస్ట్మెంట్ చేస్తే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి వాట్సప్ మరియు ట్రేడింగ్ లింకుల ద్వారా సుమారు 1.62 కోట్ల రూపాయలు ఇన్వెస్ట్మెంట్ చేసి మోసపోయిన కేసులో కొంత డబ్బు అకౌంటికి వెళ్ళిన షేక్ సుభాని వయసు 38 సం.రాలు అరెస్టు చేసి విచారించగా తను మరియు ఇంకో ఇద్దరు దాసరి సునీల్ కుమార్ వయస్సు 37 సం.రాలు మరియు సుదలగుంట్ల సాయిక్రిష్ణ వయసు 30 సం.రాలతో కలిసి నేరం చేసినట్లు ఒప్పుకున్నాడు. ఆ ముగ్గురిని



ఎన్టీఆర్ జిల్లాలోని విజయవాడలో అరెస్ట్ చేసినట్లు ముగ్గురు నిందుతులను ఖమ్మం సైబర్ క్రైం కోర్టులో హాజరు పరిచి రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. ఈ కేసు విచారణలో ముఖ్య పాత్ర వహించిన సైబర్ క్రైం డిఎస్పీ ఫణిందర్ ని ఇన్స్పెక్టర్ యాసీన్ అలీ ఎస్సై లు రంజిత్ కుమార్ విజయ్ కుమార్ సైబర్ క్రైం పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఖమ్మం సిపి అభినందించారు.

# శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహానికి లక్ష రూపాయలు విరాళం అందించిన సాయిబాబా..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ మధురానగర్ లోని శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర నూతనంగా ఏర్పాటు చేస్తున్న శ్రీఅభయాంజనేయ స్వామి విగ్రహానికి 1,00,000/- (ఒక లక్ష రూపాయలు) విరాళం అందజేసిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు మరియు గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కృష్ణ మూర్తి , కిషోర్, అవినాష్, వినయ్, సంగమేష్, సంతోష్, లడ్డు తదితరులు పాల్గొనడం జరిగింది.

